దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 118 | ది. 8-7-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 118 | Date : 8-7-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |

# టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలి

- క్రైమ్ హాట్ స్పాట్స్‌పై సీసీ కెమెరాలతో నిరంతర నిఘా
- పిడుగులు పడే ప్రదేశంలో ముందుగానే సైరన్ హెచ్చరికలు
- ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ
- రియల్ టైమ్ గవర్నెన్స్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,జూలై 7 (వార్తాప్రభ) :** టెక్నాలజీని వినియోగించుకుని జీరో క్రైమ్ రేట్ స్టేట్ గా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. సాంకేతికత వినియోగించుకుని శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్ ను ఓ మోడల్ రాష్ట్రంగా మార్చాలని స్పష్టం చేశారు. సోమవారం ఏపీ సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీసీ కెమెరాలతో క్రైమ్ హాట్ స్పాట్లపై నిరంతరం నిఘా పెట్టి నేరాల నియంత్రణ చేయాలన్నారు. దీంతో పాటు ప్రైవేటు సీసీ కెమెరాల ఫుటేజి వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. నేరాల నియంత్రణకు ప్రైవేటు కెమెరాలను కూడా వినియోగించుకునేలా చూడాలని స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి విషయంలో టెక్నాలజీని మరింతగా ఉపయోగించుకోవాలన్నారు. కొందరు తెలివిగా నేరాలు చేసి.. దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారని.. పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. ఇలాంటి వారి కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్టు కింద వారి వద్ద నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఆయా నేరాలకు బాధ్యులుగా చేసే అంశంపైనా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రజా భద్రత కోసం.. నేరాల కట్టడి కోసం.. దర్యాప్తు నిమిత్తం.. షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సీసీ కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే వంటి వాటి విషయాల్లోనూ పబ్లిక్ సేఫ్టీ యాక్టును వర్తింప చేయాలన్నారు. మరోవైపు వివిధ రంగాల్లో డ్రోన్లు, సీసీ కెమెరాల వినియోగం పెంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ పురోగతిపైనా అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీ..** వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన రికార్డులు, డేటా భద్రతకు బ్లాక్ చెయిన్ టెక్నాలజీని వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ రికార్డులను కూడా పూర్తి స్థాయి ప్రక్షాళన చేసి నూతన సాంకేతికతనే వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేయాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు 517 పౌరసేవల్ని వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందిస్తున్నట్టు అధికారులు వివరి ంచారు. అయితే అందిస్తున్న సేవలన్నీ యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పిడుగులు పడే ప్రాంతాల్లో విలువైన ప్రాణాలు కాపాడటమే లక్ష్యంగా పనిచేయాలని.. ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్ధంగా పనిచేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసు కోవాలని పేర్కొన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు పీజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలని అన్నారు.

# ఖేలో ఇండియా గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి

- క్రీడాభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించండి
- ఒలింపిక్స్‌లో రెండు గేమ్స్ తెలంగాణలో నిర్వహించండి..
- క్రీడాకారులకు రైలు ప్రయాణ ఛార్జీల్లో రాయితీ పునరుద్ధరించండి
- కేంద్ర క్రీడల శాఖ మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

**ఢిల్లీ,జూలై 7 (వార్తాప్రభ) :** ఖేలో ఇండియా గేమ్స్-2026ను తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఖేలో ఇండియాతో పాటు జాతీయ క్రీడలు, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు ఆతిథ్యమిచ్చే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. కేంద్ర మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయను ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఖేలో ఇండియా కింద క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి, క్రీడాకారుల శిక్షణ, క్రీడా నిపుణులఎంపిక ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని కోరారు. భువనగిరిలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, రాయగిరిలో స్విమ్మింగ్ పూల్, మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో మల్టీపర్పస్ హాల్, హైదరాబాద్ హకీంపేట్ లో అర్చరీ రేంజ్, సింథటిక్ హాకీ ఫీల్డ్, ఎల్.బి.స్టేడియంలో స్క్వాష్ కోర్టు, నేచురల్ ఫుట్‌బాల్ ఫీల్డ్ అభివృద్ధి, సింథటిక్ ట్రాక్, గచ్చిబౌలిలో హాకీ గ్రౌండ్ నవీకరణ, నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణాలకు రూ.100 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి మాండవీయను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రీడా వసతుల మెరుగుకు అన్నివిధాలా కృషి చేస్తోందని... కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం ఇవ్వాలని సీఎం కోరారు. 2036లో దేశంలో నిర్వహించే ఒలింపిక్స్‌లో కనీసం రెండు ఇవెంట్లు తెలంగాణలో నిర్వహించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి



చేశారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు గతంలో మాదిరే రైలు ప్రయాణాల్లో ఛార్జీ రాయితీ ఇవ్వాలని సీఎం కోరారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏ.పి.జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కేంద్ర పథకాలు, కేంద్ర ప్రాయోజిత పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# గ్రూప్-1 పిటిషన్లపై వాదనలు పూర్తి

- తుదితీర్పుపై అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్
- తీర్పు రిజర్వు చేసిన జడ్జి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు
- వాదనలు మిగిలి ఉంటే రాతపూర్వకంగా సమర్పించాలన్న జడ్జి




**హైదరాబాద్,జూలై 7 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-1 పిటీషన్లపై హైకోర్టులో విచారణ ముగిసింది. ఇరువైపులా వాదనలు పూర్తవడంతో హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పరీక్షా కేంద్రాల కేటాయింపులో అవకతవకలు జరిగాయని పలువురు గ్రూప్-1 అభ్యర్థులు పిటీషన్లు దాఖలు చేశారు. ఏప్రిల్‌లో ఈ పిటీషన్లపై వాదనలు జరిగిన సందర్భంలో హైకోర్టు గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మాత్రం పూర్తి చేయొచ్చని హైకోర్టు టీజీపీఎస్సీని ఆదేశించింది.

**సిట్టింగ్ జడ్జి లేదా కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయించాలి :** హైకోర్టుకు మే నెలలో వేసవి సెలవు ఉండటంతో నెల రోజుల తర్వాత ఈ పిటీషన్లపై మరోసారి విచారణ ప్రారంభమైంది. న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వర రావు విచారణ నిర్వహించారు. విడతల వారీగా జరిగిన విచారణలో ఇరువైపుల న్యాయవాదులు సుదీర్ఘ వాదనలు వినిపించారు. మూల్యాంకనం, పరీక్షా కేంద్రాల కేటాయింపు, మెయిన్స్ కు హాజరైన అభ్యర్థుల సంఖ్య, అభ్యర్థుల మార్కుల వివరాలు ఇలా చాలా అంశాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని పిటీషనర్ల తరపు సీనియర్ న్యాయవాదులు వాదించారు. గ్రూప్-1 అక్రమాలపై సిట్టింగ్ జడ్జి లేదా కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయించాలని పిటీషనర్ల తరపు న్యాయవాదులు కోర్టును కోరారు.

**ఎక్కడ కూడా తెలుగు భాష పట్ల వివక్ష లేదు :** ఉద్యోగాలకు ఎంపికవని అభ్యర్థులు అపోహలతో పిటీషన్లు దాఖలు చేశారని, పారదర్శకంగా మూల్యాంకనం జరిగిందని టీజీపీఎస్సీ తరపు సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి కోర్టుకు తెలిపారు.

## దేవదాయ ధర్మదాయ శాఖ
## శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానము, గుడివాడ
### షాపుల టెండరు కం బహిరంగ వేలం ప్రకటన

కృష్ణాజిల్లా, గుడివాడ, బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానమునకు చెందిన ఈ దిగువ షెడ్యూలు నందు గల షాపులు అద్దె లైసెన్సు హక్కునకు స్వాధీనపరచిన కాలం నుండి 3 సం॥ల కాలపరిమితికి ది. 9-7-2025 బుధవారం సాయంత్రం 3:00 గంటలకు శ్రీ స్వామివారి దేవస్థానం వద్ద కార్య నిర్వహణాధికారి గారిచే లీజుకు బహిరంగ వేలం నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చును.

| వ.నెం. | షాపునెం. | విస్తీర్ణం | షాపుకు ధరావతు | హామీ |
|---|---|---|---|---|
| 1) | 7/126 | 19 x 12 | 10,000/- | హెచ్చు పాటదారుడు పాట అయిన అనంతరం 6 నెలల అద్దెను అడ్వాన్స్‌గా చెల్లించవలెను. రూ. 1,00,000/- విలువ గల ఆస్తిని హామీగా ఇవ్వవలెను. |
| 2) | 7/128 | 10.9 x 6 | 10,000/- | |
| 3) | 7/138 | 10.9 x 6 | 10,000/- | |
| 4) | 7/141 | 10.9 x 5.6 | 10,000/- | |
| 5) | 7/142 | 10.9 x 5 | 10,000/- | |
| 6) | 7/144 | 12 x 8 | 10,000/- | |
| 7) | 7/147 | 12 x 8 | 10,000/- | |

### కొన్ని ముఖ్యమైన షరతులు

1. ఈ బహిరంగ వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుగుచున్నది.
2. ఈ వేలం పాటలో పాల్గొనుటకు దేవస్థానమునకు బకాయిలు ఉన్నవారు గాని లేదా లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. హెచ్చుపాటదారుడు స్వయముగా వ్యాపారం చేసుకొనవలెను. ఎవరికి సబ్‌లీజు గాని, వేరొకరికి బదలాయించుట గాని చేయరాదు.
4. హెచ్చుపాటదారుడు షాపునందు చట్టవ్యతిరేకమైన మత్తుపదార్థములు గాని, పానీయములు గాని విక్రయించరాదు. మరియు మతపరమైన కార్యక్రమములు చేయరాదు.
5. పాటదారుడు ధరావతుతో పాటు 1 లక్ష విలువగల సాల్వెన్స్ సర్టిఫికెట్ ఇవ్వవలెను.
6. హెచ్చుపాటదారుడు ప్రథమ ధరావత్తుగాక 6నెలల అద్దె డిపాజిట్ వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు చెల్లించని యెడల పాట హక్కును రద్దు పరచి ధరావతుగా చెల్లించిన సొమ్మును అపరాధము క్రింద దేవస్థానమునకు జమచేసి సదరు షాపులను మరల బహిరంగవేలం నిర్వహించబడును. సదరు 6 నెలలు అద్దె కాల పరిమితులు ముగిసిన పిదప ఖాళీ చేయునపుడు తిరిగి యిచ్చు నిర్ణయం. దీనికి వడ్డీ ఇవ్వబడదు.
7. సదరు బహిరంగ వేలం పాటకు ముందుగా ప్రతి పాటదారుడు షాపులను వివరముగా చూసుకొని పాల్గొనవలయును. తదుపరి ఎటువంటి తగాదాలు చేయరాదు.
8. ఇతర వివరములకు దేవస్థానం ఆఫీసు పని చేయు దినములలో సంప్రదించవలెను.

గుడివాడ
26-6-2025

ఇట్లు
సం॥ కె.వి. గోపాలరావు,
కార్యనిర్వహణాధికారి

# అంత అనుభవం ఉన్న చంద్రబాబుకే సాధ్యం కావడం లేదా..?



**విశాఖపట్నం,జూలై 7 (వార్తాప్రభ) :** రాజకీయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్నంత అనుభవం రెండు రాష్ట్రాల్లో ఎవరికీ లేదని చెప్పడంలో అతిశయోక్తి లేదు. రాజకీయంగా, పరిపాలన పరంగా చంద్రబాబు రెండు రాష్ట్రాల్లో నెంబర్ 1. దాదాపు 16 ఏళ్లు సీఎంగా.. 15 ఏళ్లు ప్రతిపక్ష నేతగా పాలనా అనుభవం గడించారు చంద్రబాబు. ఇక రాజకీయాల్లో సుమారు 45 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అయితే నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఓ విషయంలో మాత్రం ఏ నిర్ణయం తీసుకోలేకపోతున్నారట. ఆయన సుదీర్ఘ రాజకీయ, పాలనా అనుభవంలో ఇంతటి సంక్లిష్ట సమస్య ఎప్పుడూ ఎదురుకాలేదంటున్నారు. అయితే అధికారం చేపట్టి ఏడాది అవుతున్నా, చంద్రబాబు ఇలా నాన్చడం సరికాదంటూ ఇంటా బయటా విమర్శలు వెల్లువెత్తుతున్నాయని చెబుతున్నారు పరిశీలకులు. రాష్ట్రంలో కీలకమైన ఆర్థిక రాజధానిగా ప్రమోట్ చేస్తున్న "విశాఖపట్నం"లో రుషికొండపై నిర్మించిన ప్రభుత్వ భవనాలను ఏం చేయాలో చంద్రబాబు ప్రభుత్వం తేల్చుకోలేకపోతోందని టాక్ వినిపిస్తోంది. పర్యాటకంగా ఎంతో ప్రాధాన్యం ఉన్న రుషికొండపై హరిత రిసార్ట్స్ ను కూలగొట్టి గత ప్రభుత్వం అత్యంత రహస్యంగా నాలుగు ఖరీదైన రాజ భవనాలను నిర్మించింది. ఇందుకోసం దాదాపు 452 కోట్లు ఖర్చు చేసింది. సుమారు పది ఎకరాల విస్తీర్ణంలో మొత్తం నాలుగు భవన సముదాయాలను వైసీపీ ప్రభుత్వం నిర్మించింది. అప్పట్లో విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలని భావించిన వైసీపీ.. ఈ భవనాలను ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంగా వినియోగించుకోవాలని చూసిందని చెబుతారు. అయితే న్యాయ వివాదాల వల్ల ముందుగా ఆ భవనాలను క్యాంపు కార్యాలయంగా ప్రకటించలేదు. కానీ, అత్యంత రహస్యంగా నిర్మించడంతో అప్పట్లో పెద్ద వివాదమే నడిచింది. వైసీపీ రెండోసారి అధికారంలోకి వస్తే రుషికొండ కేంద్రంగానే పాలన సాగించాలని భావించడంతో ఎన్నికల నాటికి భవన నిర్మాణాలను పూర్తి చేసింది. అయితే ప్రజా తీర్పుతో వైసీపీ గద్దె దిగిపోవ డంతో రుషికొండ భవనాలను ఎంత విలాసవంతంగా నిర్మించారో చూడాలని ప్రభుత్వం వీడియోలు బయటపెట్టింది. దాదాపు 452 కోట్ల రూపాయలతో నాలుగు భవనాలను నిర్మించడం, అవి పర్యాటకుల కోసం వినియోగించే పరిస్థితి లేకపోవడంతో ఆ భవనాలను ఏం చేయాలనేది టీడీపీ కూటమి ప్రభుత్వానికి పెద్ద సవాల్గా మారింది. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న అనుభవంతో రుషికొండ భవనాలను వినియోగంలోకి తెస్తారని అంతా భావించారు. రుషికొండపై మొత్తం పది ఎకరాలను నాలుగు భవనాల కోసం వినియోగించగా, అందులో 4.5 ఎకరాలలో లక్షా 48 వేల 413 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణాలు ఉన్నాయి. వీటిలో 2.3 ఎకరాల్లో ఓ పెద్ద భవనం, మరో రెండు భవనాలు నిర్మించారు. వీటిలో భారీ సమావేశ మందిరంతోపాటు పరిమిత సంఖ్యలోనే పడక గదులు ఉన్నాయి. గత ప్రభుత్వం చెప్పినట్లు పర్యాటక భవనాలు అయితే పర్యాటకులు విశ్రాంతి కోసం ఎక్కువ సంఖ్యలో పడకగదులు ఉండాలి. కానీ, రుషికొండ భవనాలు కేవలం రాజప్రసాదాలుగా నిర్మించడంతో పర్యాటక అవసరాలకు ఉపయోగ పడని పరిస్థితి నెలకొంది. దీంతో ఈ భవనాలను ఎలా వినియోగించాలనే అంశమై కూటమి ప్రభుత్వం తీవ్ర తర్జనభర్జనకు గురవుతోంది. ప్రజాభిప్రాయం తీసుకుని, తగిన నిర్ణయం తీసుకుంటామని అసెంబ్లీ చర్చ సందర్భంగా సీఎం చంద్రబాబు గతంలో ప్రకటించారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అయినా రుషికొండ భవనాలపై నిర్ణయం తీసుకోలేకపోయారు. విదేశీ రాయబార కార్యాలయాలుగా చేయాలని కొందరు, కన్వెన్షన్ సెంటర్లుగా వినియోగించాలని మరికొందరు, ఐటీ కంపెనీలకు కేటాయించాలని మరికొందరు సూచనలు చేశారు. అయితే ప్రభుత్వం మాత్రం ఏ నిర్ణయం తీసుకోలేదని అంటున్నారు. అయితే ప్రజల నుంచి వచ్చిన ఏ సూచనను అమలు చేయాలన్నా అదనంగా మరో రూ.50 నుంచి రూ.60 కోట్లు ఖర్చు చేయాల్సిన ఉంటుందనే కారణంగానే తుది నిర్ణయం తీసుకోలేకపోతున్నారని చెబుతున్నారు. మరోవైపు రుషికొండ భవనాలను పరిశీలించి ఎలా వినియోగిస్తే బాగుంటుందో సూచించాలని సీఎంవోలో ఓ సీనియర్ అధికారికి బాధ్యతలు అప్పగించారని అంటున్నారు. ఆయన కూడా ఇప్పటివరకు రుషికొండకు రాలేదని చెబుతున్నారు. మరోవైపు రుషికొండ భవనాలను ప్రజా సందర్శనార్థం వినియోగించాలనే అంశాన్ని పరిశీలిస్తున్నారని కూడా ప్రచారం జరుగుతోంది. అయితే ఇందులో మంచితోపాటు చెడు ఫలితం వచ్చే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. దీంతో రుషికొండపై తీవ్ర తర్జనభర్జన జరుగుతోందని చెబుతున్నారు. అంత అనుభవశాలి అయిన చంద్రబాబు కూడా ఈ విషయంలో ఓ నిర్ణయానికి రాలేకపోవడం ఏంటంటూ చర్చ జరుగుతోంది.

# డిప్యూటీ సీఎం పవన్ మాటల మతలబు ఏమిటి..?

**-అధికారంలో ఉన్నమనే సంతోషం కన్నా.. భవిష్యత్తులో జగన్ రాకూడదని కసితో పని చేస్తున్నారా..?**



**విజయవాడ,జూలై 7 (వార్తాప్రభ) :** జగన్ మళ్లీ అధికారంలోకి ఎలా వస్తాడో చూస్తా అంటున్నారు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్! రాజకీయాల్లో సవాళ్లు, ప్రతిసవాళ్లూ మామూలే కానీ.. పవన్ కల్యాణ్‌తోపాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేశ్‌ల ఈ మాటల వెనుక ఏదో నిగూఢ అర్థం ఉన్నట్లు అనిపిస్తోంది. ఎందుకంటే.. 2024 నాటి ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి గెలిచిన తీరుపై ఇప్పటికీ చాలా సందేహాలు ఉన్నాయి. టీడీపీ ఆర్భాటంగా ప్రకటించి, అమలు చేయని సూపర్ సిక్స్ వాగ్దానాల ప్రభావం కొంత ఉంటే ఉండవచ్చునేమో కానీ.. వైఎస్సార్‌సీపీకి అనూహ్యంగా తగ్గిన సీట్లు ఈవీఎంల మహిమ వల్లేనని సామాన్యులతోపాటు మేధావులూ బహిరంగంగానే ప్రకటించారు. కూటమి నేతల మాటలిప్పుడు ఇదే విషయాన్ని ధ్రువీకరిస్తున్నట్లుగా ఉన్నాయి. ఏడాది కూటమి పాలనలో జరిగిన పరిణామాలు, కూటమి నేతల దాష్టీకాలు, పోలీసులను అడ్డంపెట్టుకుని తమను వేధిస్తున్న తీరుపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు చాలా ఆగ్రహంతో ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ కొన్నేళ్లు ఓపిక పడితే మళ్లీ అధికారం మనదే అని భరోసా కూడా ఇస్తున్నారు. ఇందుకు తగ్గట్టుగానే జగన్‌కు రాష్ట్రం నలుమూలల్లోనూ ప్రజాదరణ వెల్లువెత్తుతోంది. ఈ నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఒకరకమైన పట్టుదలతో ఉంటే.. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలకు ఎక్కడ జగన్ మళ్లీ అధికారంలోకి వస్తాడో అన్న భయం పట్టుకుంది. మరోవైపు చంద్రబాబు నాయుడు ఈ మధ్యే ఒక సమావేశంలో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ మళ్లీ గెలిచే పరిస్థితిలోకి వచ్చిందన్న అర్థంతో మాట్లాడారు. అలాగే జగన్‌ను ఒక భూతంలా అభివర్ణిస్తూ అనుచిత వ్యాఖ్యలూ చేశారు. మంత్రి లోకేశ్ కూడా పలు సందర్భాల్లో జగన్ మళ్లీ వస్తే ఏమిటని పెట్టుబడిదారులు ప్రశ్నిస్తున్నారని.. చెబుతూండటం ప్రస్తావనార్హం. ఈ వ్యాఖ్యలన్నింటి ద్వారా స్పష్టమయ్యే విషయం ఒక్కటే.. ఓటమి ఎదురుదెబ్బ నుంచి జగన్ బాగా పుంజుకున్నట్లే అని! ప్రజాదరణ బాగా పెరిగిందీ అని! దీనికి కారణం ఏమిటో కూడా కూటమి నేతలకు బాగానే తెలుసు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలను మభ్య పెడుతూండటంతో ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై విపరీతమైన వ్యతిరేకత ఏర్పడిందనీ వై.సి.పి.ప్రచారం చేస్తుంది.కూటమి నేతలు మాత్రం ఈ మాట చెప్పకుండా, జగన్ మళ్లీ అధికారంలోకి రాకుండా అప్రమత్తంగా ఉంటామని అంటున్నారు. తాజాగా పవన్ కల్యాణ్ కూడా సరిగ్గా ఆ దారిలోనే మార్కాపురం సభలో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ వారు మళ్లీ అధికారంలోకి ఎలా వస్తారో తామూ చూస్తామని అన్నారు. అధికారంలో ఉన్న వారు తాము తిరిగి అధికారంలోకి వచ్చేలా పాలన చేస్తున్నామని, మానిఫెస్టోలోని అంశాలను అమలు చేస్తున్నామని చెప్పగలగాలి. ఏడాది సమయంలో ఏమి సాధించారో చెప్పాలన్నారు. కాని ఈ ముగ్గురు నేతలు పెద్దగా వాటి జోలికి వెళ్లడం లేదు. పవన్ కూడా జగన్ టైమ్ లో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. పవన్‌కు నిజంగా అభివృద్ధిపై శ్రద్ధ ఉంటే మార్కాపురంలో జగన్ హయాంలో చేపట్టిన వైద్యకళాశాల భవనాలను చూసి ఉండాల్సింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ భవనాల నిర్మాణం ఎందుకు ఆగిందో చెప్పి ఉండాలి.అంతేకాదు. వెలిగొండ ప్రాజెక్టును ఏడాది కాలంగా ఎందుకు పూర్తి చేయలేదు? నిర్వాసితులకు ఎందుకు పరిహారం ఇవ్వలేదు? వీటిపై మాట్లాడకుండా, వైఎస్సార్‌సీపీ వారు అనని మాటలను వారికి అంటకట్టి సినిమా డైలాగులు చెబితే ప్రజలకు ఏమి ప్రయోజనం?అని మార్కాపురం ప్రజలు గుసగుసలాడుతున్నారు. పవన్ తరచు సినిమా షూటింగ్‌లలో పాల్గొంటున్నారట. కొత్త సినిమా ప్రచారం గురించి అప్పడప్పుడు కొన్ని సభలు పెట్టుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. కుత్తుకలు కోస్తామని, గూండాగిరి చేస్తామని వైఎస్సార్‌సీపీ నేతలు బెదిరిస్తున్నారని, తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని పవన్ చెబుతున్నారు. అబద్దాలు చెప్పడంలో టీడీపీ రికార్డును దాటిపోవాలని పవన్ అనుకుంటే ఎవరం ఏమీ చేయలేం. ఈ ఏడాదిలో కూటమికి చెందిన వారు ఎన్ని దాడులు చేశారు? వైఎస్సార్‌సీపీ వారు ఎంతమంది హత్యలు, దాడుల కు గురయ్యారు? తప్పుడు కేసులలో పెట్టి ఎందరిని అరెస్టు చేశారు? అన్నవి పవన్ కు తెలియదా!అని వైసీపీ నాయకులు అంటున్నారు. అయినా.. అధికారంలో ఉన్నప్పుడు అంతా హాపీ అనుకుంటూ పవన్ అనుకోవచ్చు. రాజకీయ విమర్శల వరకు ఓకే. కాని వైఎస్సార్‌సీపీ వారు అధికారంలోకి ఎలా వస్తారో చూస్తామని అనడంలోనే అనుమానం కలుగుతుంది. జగన్ గతంలో వై నాట్ 175 లాగా ఉందంటున్నారు. బహుశా గత ఎన్నికలలో మాదిరిగానే వచ్చే ఎన్నికల్లోనూ ఈవీఎంలు తమని గట్టెక్కిస్తాయన్న ధీమానా..? ఒక రకంగా ఇది పవన్ కల్యాణ్ బెదిరింపుగానే చూడాలి.

## CHANGE OF NAME

I, CHERUKURI RAMADEVI (Old Name) W/O Lanka Venu Gopala Krishna, D.NO 7-9/B, VEERAVALLI. I have changed my name as LANKA RAMADEVI ( New Name). Hear after my name is known as LANKA RAMADEVI (New Name).

# మియాపూర్ నూతన సీఐగా పి శివప్రసాద్



**శేరిలింగంపల్లి,జులై 7 (వార్తాప్రభ):** మియాపూర్ నూతన సీఐగా పి.శివప్రసాద్ ఆదివారం బాధ్య తలు చేపట్టారు.ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన క్రాంతి కుమార్ సైబరాబాద్ సీసీఆర్బీకి బదిలీ అయ్యారు.కాగా శివప్రసాద్ గతంలో మాదాపూర్ జోన్ ఎస్ ఓటీ విభాగం సీఐగా పనిచేశారు.సీఐ శివప్రసాద్ కు స్థానిక నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.స్థానికం గా నిబంధనల అమలుతోపాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పోలీసు సేవలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసు కుంటామని ఆయన తెలిపారు.

## నూతన బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిన మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్





**దమ్మాయిగూడ, జులై 07:(వార్తా ప్రభ)**దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో నూతన బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిన మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మరియు మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్,ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యూటీ పార్లర్ యజమాని గీత విజయ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న.. మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,



**కీసర, నాగారం, జులై 07:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు శ్రీరామ్ నగర్ కాలనీలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి మరియు నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా వారు కాలనీలో పర్యటించి కాలనీ సమస్యలు అడిగి తెలుసుకున్న కమిషనర్ భాస్కర్ రెడ్డి, మరియు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల ఐజిఆర్ఎస్ నిధుల ద్వారా కాలనీకి మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాఘవేంద్ర రావు, కాలనీ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, ఆశిష్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ వెంకట సుబ్బారావు కు శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి




**కూకట్ పల్లి,జులై 7(వార్తాప్రభ):**రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి కూకట్ పల్లి సీఐ వెంకట సుబ్బారావు ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల అవసరాలకు కొరకు శాంతి భద్రత విషయంలో ప్రజల సహకారంతో కలిసి మెలిసి ముందుకు వెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి.ప్రసాద్,కొండలరావు, కిషోర్,శ్రీధర్, సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రాజాసింగ్ కి మాధవీలత తో చెక్!

**హైదరాబాద్, జూలై 07 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణాలో రాజా సింగ్ అనే కరడు కట్టిన హిందూత్వ వాది ఉన్నారు. ఆయన బీజేపీలో చేరి హ్యాట్రిక్ ఎమ్మెల్యే అయ్యారు. అయితే ఆయన రెండోసారి గెలిచిన తరువాత నుంచి టోన్ మారిపోయింది అని కాషాయం పార్టీ పెద్దలు అంటున్నారు.తానే అందరి కన్నా పెద్ద వాడిని అన్న భావనతో ఆయన విమర్శలు చేస్తూ వస్తున్నారు అని బీజేపీ పెద్దలు భావిస్తున్నారు. ఇలా రాజా సింగ్ హాట్ కామెంట్స్ తో సొంత పార్టీ మీద విమర్శలతో విసిగిపోయిన కాషాయం పెద్దలు ఆయనను పూర్తిగా వదిలించుకోవాలని డిసైడ్ అయిపోయారు.ఒకనాడు ఆయనకు ఎంతో కొంత అండగా నిలిచారని చెబుతున్న తెలంగాణా మాజీ అధ్యక్షుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం రాజా సింగ్ తాజా వైఖరి పట్ల గుస్సా అవుతున్నారని అంటున్నారు. దీంతో పెద్దలంతా కలసి బీజేపీ కేంద్ర నాయకత్వానికి విన్నపాలు చేసారు. ఆయనను దయచేసి పార్టీలో కొనసాగనీయవద్దు, పైగా ఆయన రాజీనామా చేసిన ఎమ్మెల్యే సీటుకు ఉప ఎన్నికలు వచ్చేలా చూడండి, మీరు అనుమతిస్తే ఆయన రాసిన లేఖనే స్పీకర్ కి పంపించి ఉప ఎన్నికలు వచ్చేలా చూస్తామని లేఖ రాశారని టాక్ నడుస్తోంది.ఈ నేపధ్యంలో కేంద్ర బీజేపీ పెద్దల నిర్ణయం ఎలా ఉంటుందో తెలియదు కానీ తెలంగాణా బీజేపీ నేతలు అయితే రాజా సింగ్ కి చెక్ పెట్టే పనిలో పడ్డారు అని అంటున్నారు. వారితో పాటు తెలంగాణా బీజేపీ ఇంచారి సునీల్ బన్సాల్ కూడా రాజా సింగ్ కి పోటీగా మాధవీలతను గోషామహల్ సీన్ లోకి తీసుకుని వచ్చారని అంటున్నారు. ఆయన ఆశీస్సులతో మాధవీలత అపుడే గోషామహల్ లో పర్యటనలు చేస్తున్నారు. పార్టీ నేతలతో ఆమె వరస సమావేశాలు నిర్వహిస్తున్నారు.అందరినీ ఆమె కలుపుకుని పోతున్నారు. గోషా మహల్ బీజేపీకి ఆమె ఇంచార్జిగా వస్తారు అని ప్రచారం సాగుతోంది. అదే సమయంలో రాజా సింగ్ రాజీనామా ఆమోదిస్తే వచ్చే ఉప ఎన్నికల్లో ఆమె అభ్యర్థిగా బీజేపీ తరఫున పోటీ చేస్తారు అని అంటున్నారు. ఆమె 2024 ఎన్నికల్లో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి మజ్లిస్ అధినేత సలావుద్దీన్ ఒవైసి ని



ఢీ కొట్టారు. ఆమె గెలవకపోయినా దూకుడుగా చేసిన ప్రచారం మాత్రం ఆమెకు మంచి పేరు తెచ్చింది. దాంతో ఆమె తెలంగాణా బీజేపీలో ప్రముఖ నాయకురాలు అయిపోయారు. కేంద్ర బీజేపీ పెద్దల దృష్టిలో కూడా ఉన్నారు.ఇపుడు అనుకోకుండా గోషామహల్ కి కనుక ఉప ఎన్నిక వస్తే ఆమెను అభ్యర్థిగా నిలబెట్టి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి తేవాలని బీజేపీ చూస్తోంది. బీజేపీకి ఈ సీటు కంచుకోటగా ఉంది. పైగా పాతబస్తీలో ఉంది. దాంతో ఈ సీటుని ఎలాగైనా గెలుచుకోవాలని ముందస్తు ఆలోచనలతోనే మాధవీ లతను రంగంలోకి దింపారు. అయితే జరుగుతున్న పరిణామాలను చూసి రాజా సింగ్ ఒకింత వెనకడుగు వేస్తున్నారు అని అంటున్నారు.ఆయన తాను ఎమ్మెల్యే పదవికి చేసిన రాజీనామాను వెనక్కి తీసుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. అయితే ఆయన వెనక్కి తగ్గినా బీజేపీ తగ్గదని అంటున్నారు. అయితే ఇక్కడ స్పీకర్ నిర్ణయం ప్రధానం కాబట్టి రాజా సింగ్ ఎమ్మెల్యే పదవికి ఏమి జరుగుతుంది అన్నది చూడాలి. బీజేపీతో మాత్రం ఆయనకు ఉన్న రిలేషన్స్ పూర్తిగా కట్ అవుతాయని చెప్పేస్తున్నారు.

# ప్రజలు ఇబ్బంది పడకుండా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి

*అధికారులకు తన పాదయాత్రలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆదేశం*



**శేరిలింగంపల్లి,జులై 7 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం, శేరిలింగంపల్లి డివిజన్ లో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనుల కోసం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే,డిప్యూటీ కమీషనర్ ప్రశాంతి తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గోపినగర్, నెహ్రూనగర్,లింగంపల్లి,పాపిరెడ్డి నగర్ లో పర్యటించారు.బస్తీల్లో చేపట్టవలసిన సిసి రోడ్లు,డ్రైనేజీ పైప్ లైన్,వాటర్ పైప్ లైన్ల ఏర్పాటుకు కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించిన జోనల్ కమిషనర్.కార్పొరేటర్ మాట్లాడుతూ.. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు.ముఖ్యంగా గోపినగర్ లో నూతన కమిటీ హాల్,అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న లింగంపల్లి కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ కమిటీ హాల్, పాపిరెడ్డి నగర్ లింక్ రోడ్డు,పలు కాలనీల్లో నూతనంగా ఓపెన్ జిమ్స్,పాపిరెడ్డి నగర్ కల్వర్ట్ పనులు,అలిండ్ మెయిన్ గేట్ ఎదురుగ నుండి హనుమాన్ టెంపుల్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు.చెరువుల సుందరీకరణ,పార్క్ ల అభివృద్ధి చేపట్టాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఈఈ శిరీష,ఏ ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,యు బి డి మేనేజర్ విక్రమ్,యు బి డి డిప్యూటీ డైరెక్టర్ అమృతమ్మ, టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ,యు బి డి ఏంటమలజీ ఏఈ తనూజ, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్,ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సుభాష్, సురేష్, కృష్ణ,యూ బి డి సూపెర్వైసర్ గోపాల్, ప్రభాకర్, రేణు, సాయి,స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నూతన అధ్యక్షుడు రామచంద్రరావుకు శుభాకాంక్షలు తెలిపిన వై భాస్కర్ రెడ్డి



**కూకట్ పల్లి,జులై 07(వార్తాప్రభ):**తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడి గా రామచంద్ర రావు నియామకమయ్యారు. ఈ సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీలో రామచంద్ర రావు అంచలంచలుగా ఎదుగుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తామని అన్నారు.

# హకీమ్ పేట్ స్పోర్ట్స్ స్కూల్ కు బస్సు సర్వీస్ పునరుద్ధరణ

*క్రీడా మంత్రి ఆదేశంతో అధికారుల సత్వర చర్యలు*



**హైదరాబాద్, జూలై 07 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాల హకీంపేట కు బస్సు సర్వీసు పునరుద్ధరణ జరిగింది. స్పోర్ట్స్ స్కూల్ రోయింగ్ విద్యార్థి క్రీడాకారులు ప్రతిరోజు ప్రాక్టీస్ చేసుకోవడానికి హుస్సేన్ సాగర్ రాకపోకలు చేస్తుంటారు. ఉదయం ఐదు గంటలకు స్పోర్ట్స్ స్కూల్ నుంచి ప్రారంభమై హుస్సేన్ సాగర్ వాటర్ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్ రోయింగ్ వద్దకు చేరుకొని శిక్షణ అనంతరం మరి తిరిగి 9:30 కు పాఠశాలకు చేరుకోవాలి. 9 45 నుండి వారికి క్లాసులు ప్రారంభమవుతాయి. గత ఐదు సంవత్సరాల క్రితము స్పోర్ట్స్ స్కూల్ కు చెందిన బస్సు పాడైపోయింది. దానిని రిపేరింగ్ చేయించక లేదా ప్రైవేటు బస్సు వారి కోసం ఏర్పాటు చేయక విద్యార్థులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నోసార్లు ఈ విషయాన్ని గత ప్రభుత్వంలో మంత్రులకు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. ఇటీవల క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హకింపేట్ స్పోర్ట్స్ స్కూల్ ను సందర్శించగా పలువురు విద్యార్థులతో పాటు స్పోర్ట్స్ స్కూల్ అధికారులు మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. స్పందించిన క్రీడా శాఖ మంత్రి వెంటనే బస్సును పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి ఆర్టీసీ బస్సును శిక్షణ నిమిత్తం వారికి కేటాయించే విధంగా చర్యలు తీసుకున్నారు. దీనితో ప్రతినిత్యం బస్సు కోసం హకీంపేటలో హుస్సేన్ సాగర్ వద్ద పడి కాపులు కాసే విద్యార్థుల సమస్యకు తెరపడింది.

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుని ఇంటి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న...

## మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,



**జవహర్ నగర్, జూలై 07:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ లో ఇల్లు లబ్ది దారుని ఇంటి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, మరియు డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, జవహర్ నగర్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, డి.ఈ, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

## మొక్కలు నాటిన తాసిల్దార్ వనం కృష్ణ ప్రసాద్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 07 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమం లో భాగంగా సుజాతనగర్ శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయ ఆవరణములో వనమహోత్సవం లో పాల్గొని మొక్కలు నాటిన తాసిల్దార్ వనం కృష్ణ ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు. అనంతరం నాటి పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహకారి హరిచంద్ర శేఖర్, ప్రధాన అర్చకులు జనార్దన్ శర్మ, బొడ్డు కేశవరావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీ.ఐ.కు అభినందనలు తెలిపిన బిజెపి నేత ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి,జులై 7 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం మియాపూర్ పోలీస్ స్టేషన్ కి నూతనంగా వచ్చిన సీఐ పి.శివ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాణిక్యరావు,గుండె గణేష్ ముదిరాజ్,పట్టాభిరామ్, విజయేందర్ సింగ్,జాజీరావు శీను,రాము,రవికాంత్,డేవిడ్,నరేష్ తదితరులు ఉన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం

*కార్పొరేటర్ మంజులా రఘునాథ రెడ్డి*



**శేరిలింగంపల్లి,జులై 7 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్ పరిధిలో గల వేముకుంట మహిళ భవన్ లో ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి వేడుకలకు ముఖ్య అతిథిగా చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు..రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం డ్వాక్రా మహిళలు తిసుకున్న రుణాలపై వడ్డీ మాఫీ చేయడం అభినందనీయమన్నారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు.మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళా సమాఖ్య సభ్యులు,టౌన్ లెవల్ ఫెడరేషన్ సభ్యులు నగరంలోని మహిళలకు వివరించి,వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని ఆమె కోరారు.మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఉద్ఘాటించారు.

## కబ్జాదారుల నుండి ప్రభుత్వభూమిని కాపాడండి -మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్



**దుండిగల్ జూలై 7 (వార్తాప్రభ) :** దుండిగల్ గ్రామ రెవిన్యూ లో సెర్వే నెంబర్ 684లో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కొందరు పట్టపగలు కబ్జాకు యత్నించి నిర్మాణలు చేపడుతున్నారని మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ సోమవారం దుండిగల్ తహసీల్దార్ మతిన్ కి పిర్యాదు చేసారు 5 సంవత్సరాల క్రితం 1000గజలు తాండ ప్రజల అవసరం కోసం మల్టి పర్పస్ కమ్యూనిటీ ఫంక్షన్స్ హాల్ నిర్మాణం కోసం దరఖాస్తు పెట్టుకుంటే ఇప్పటి వరకు కేటాయించలేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఖబ్జా దారులు పట్టా పగలు తప్పుడు పత్రాలు సృష్టించి నిర్మాణం చేస్తుంటే అధికారుల్లో చలనం లేదని. ప్రభుత్వ భూమిని నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు వ్యక్తులు నిర్మాణం చేపడుతున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, దుండిగల్ జిన్నారం సరిహద్దులు తెలేవరకు అక్కడ ఎలాంటి నిర్మాణలు చెపట్టాకూడదని కోరారు. 684 సర్వే నెంబర్ లోని 425.24ఎకరాలు గుర్తించి సరిహద్దులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## బెజవాడ రాజకీయం ఏక ఛత్రాధిపత్యమేనా.. !

: సీనియర్ నాయకులు విజయం సాధించిన నియోజకవర్గాల్లో ఆధిపత్యం, లేదా ఏక ఛత్రాధిపత్యంగా నాయకులు రాజకీయాలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. సాధారణంగా ఎన్నిసార్లు గెలిచినా.. ఒకప్పుడు నాయకులు ప్రజలను పట్టించుకునేవారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రాధాన్యం వచ్చేవారు. అడపా దడపా మాత్రమే సొంత కార్యక్రమాలు చేసుకునేవారు. కానీ, రాను రాను ఈ పరిస్థితి మారిపోయింది. వరుసగా విజయాలు దక్కించుకున్న నాయకులతోపాటు 10 -15 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్న నేతలు ఏకఛత్రాధిపత్యంగా తమ నియోజకవర్గాల్లో రాజకీయాలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా విజయవాడ వంటి రాజకీయ చైతన్యం ఉన్న నగరాల్లో ఈ తరహా పరిస్థితి ఎక్కువగా కనిపిస్తుండడం విశేషం. విజయవాడ సెంట్రల్, అదేవిధంగా తూర్పు నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో టిడిపి విజయం దక్కించుకుంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో మాత్రం బిజెపి తరఫున సుజనా చౌదరి గెలిచారు. ఆయన సంగతి ఎట్లా ఉన్న.. విజయవాడ తూర్పు, సెంట్రల్ నియోజకవర్గాల్లో మాత్రం ఒకింత రాజకీయాల వేరేగా నడుస్తున్నాయని టిడిపిలోనే చర్చ జరుగుతోంది. మరీ ముఖ్యంగా సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రాజకీయాలు వేరేగా ఉన్నాయని టిడిపి నాయకులు చెబుతున్నారు. పైగా వాస్తవానికి బొండా ఉమా అంటే మాస్ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. తొలుత పారిశ్రామికవేత్తగా ఎదిగిన ఆయన 2014లో తొలిసారి విజయం దక్కించుకున్నారు. ఆ క్రమంలోనే వైసీపీ నాయకులపై విరుచుకుపడడం ద్వారా చంద్రబాబు కనుసన్నల్లో పడ్డారు. దీంతో తనకు మంత్రి పదవి వస్తుందని ఆయన ఆశలు పెట్టుకున్నారు. అయితే అది రాలేదు. తర్వాత 2019లో పరాజయం పాలయ్యారు. గత ఎన్నికల్లో మళ్లీ విజయం సాధించారు. అయితే నియోజకవర్గంలో ఆయన ప్రజలకు చేరువ కాకపోవడంతో పాటు కీలక నాయకులకు కూడా ఆయన అందుబాటులో ఉండడం లేదన్నది ప్రస్తుతం చర్చగా మారింది. పార్టీలో కూడా ఆయన సీనియర్లకు దూరంగా ఉండటం తనకు నచ్చింది చేసుకుంటూ వెళ్లడం అదేవిధంగా వ్యాపారాలు వ్యవహారాల్లో ఎక్కువగా కాన్సన్ట్రేట్ చేస్తున్నారని విమర్శలు పెరుగుతున్నాయి. ఇది సరికాదు అన్నది సీనియర్లే చెబుతున్న విషయం. ఇక తూర్పు నియోజకవర్గంలో 2014 నుంచి వరుసగా విజయాలు దక్కించుకుంటున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ చాలా సైలెంట్ గా ఉండే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. అయితే ఇటీవల కాలంలో ఆయన కూడా పార్టీ నాయకులకు దూరంగా ఉంటూ సొంత వ్యవహారాలు చేసుకుంటున్నారని ఎక్కువగా ఆయన అసలు నియోజకవర్గంలోనే ఉండడం లేదని చర్చ నడుస్తుంది. కీలకమైన విజయవాడలో బలమైన సామాజిక వర్గాలకు చెందిన ఇద్దరు ఇలా చేయటం వల్ల పార్టీకి ఇప్పటికిప్పుడు ఇబ్బందులు లేకపోయినా భవిష్యత్తులో మాత్రం ఇబ్బందులు తప్పవని సీనియర్లు అంచనా వేస్తున్నారు.

# చిరస్మరణీయుడు చనమోలు

**ఇబ్రహీంపట్నం, జులై 07(వార్తా ప్రభ ప్రతినిధి):**చిరస్మరణీయుడు మరియు అజాత శత్రువు మాజీ మంత్రి చనుమోలు వెంకట్రావు అని అన్నారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చనమోలు వెంకట్రావు 17 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ రోడ్ చనుమోలు విగ్రహానికి కిరణ్,సీనియర్ పార్టీ నాయకులు జువ్వా వాసు మరియు చిలుకూరు సర్పంచ్ గొంది సురేష్ ,చనమోలు అభిమానులు పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మైలవరం నుండి 5 సార్లు మైలవరానికి శాసనసభ్యునిగా,పలు మార్లు రాష్ట్ర మంత్రిగా కీలక శాఖలలో ప్రాతినిధ్యం వహించి మన ప్రాంతానికి,మన జిల్లా మరియు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లటంలో చనమోలు పాత్ర మరువలేనిదన్నారు. మైలవరం నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు రహదారులను అనుసంధానం చేయటంలో కానీ,వ్యవసాయ రంగానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో కానీ, పారిశ్రామికంగా అభివృద్ధి పరచటంలో ఇప్పటికి ఈ ప్రాంత ప్రజల హృదయాల్లో చనమోలు చిరస్మరణీయుడన్నారు. ఈ




కార్యక్రమంలో అక్కల ప్రసాద్,చెరుకు ఆనందరావు, చనమోలు రాము,బొర్రా భుసంకరరావు,గోరె సాహెబ్, యలమంచిలి కోటేశ్వరరావు, కే.లింగరాజు,ఉప్పుతల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ గంగానమ్మ దుర్గా మారెమ్మ విశ్వేశ్వర దేవస్థానం లో ఘనంగా ఆషాఢ మహోత్సవాలు

- మౌన దీక్షతో సాగిన దేవీ ఉసకురాలు శ్రీశ్రీశ్రీ తమ్మిన రవీనా జోలి దండడం కార్యక్రమం
- పసుపు నీళ్లు వార పోసి స్వాగతం పలికిన పుణ్యస్త్రీలు









**విజయవాడ పశ్చిమ జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ప్రసిద్ధి గాంచిన చిట్టినగర్ కుండల మార్కెట్ ప్రాంగణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ గంగానమ్మ దుర్గా మారెమ్మ విశ్వేశ్వర దేవస్థానంలో ఆషాఢ మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 6 నుండి లాంఛనంగా ప్రారంభమైన ఈ వేడుకలు 13 తేదీ వరకు జరుగుతాయని దేవీ ఉపాసకురాలు శ్రీశ్రీశ్రీ తమ్మిన రవీనా తెలిపారు. కాగా ఉత్సవాలు రెండోరోజు సోమవారం తమ్మిన రవీనా చేపట్టిన జోలి దండడం కార్యక్రమానికి స్థానిక పుణ్యస్త్రీలు బ్రహ్మరథం పట్టారు. తొలుత దేవస్థానం నుండి రవీనా నోటకి పసుపు గుడ్డ కట్టుకొని మౌన వ్రతంతో బయలు దేరగా పుణ్యస్త్రీలు పసుపు నీళ్లు వార పోసి స్వాగతం పలికారు. దేవీ ఉపాసకురాలు సంప్రదాయ చీర కట్టుకొని ముందుకు సాగగా మహిళా భక్తులు రవీనా చీర కొంగులో పూజా ద్రవ్యాలు వేశారు. బియ్యం, బెల్లం, పసుపు కుంకుమ, తోచిన వారు తోసిన తీరులో కానుకలు సమర్పించారు. దేవస్థానం సంప్రదాయం ప్రకారం జోలి దండడంని స్థానికులు ఎంతో పవిత్ర పుణ్య కార్యంగా భావిస్తున్నారు. అందుకే స్థానిక పురవీధుల్లో ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ఈ జోలి దండడం ద్వారా వచ్చిన బియ్యం, బెల్లంతో అమ్మవారికి నైవేద్యం పెడతారు. ఈ వేడుకల్లో అందరూ ఆహ్వానితులే...అందరూ పాల్గొని ఆషాఢ మహోత్సవ వేడుకలు జయప్రదం చేయాలని శ్రీశ్రీశ్రీ తమ్మిన రవీనా పిలుపునిచ్చారు.

# ఇదో రోజుకు చేరిన45 డివిజనులో 42 ఫ్లాట్స్ యజమానుల నిరసన

- సమస్యను సి ఎమ్ చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి సత్వరమే న్యాయం జరిగేలా చేస్తా... ● రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ హామీ

**విజయవాడ పశ్చిమ జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సొంతింటి కలను సాకారం చేసుకున్నామని ఎంతో ప్రశాంతంగా ఉన్న 42 కుటుంబాల్లో ఓ కో అపరేటివ్ సొసైటీ పేరుతో తెరపైకి వచ్చిన కొందరు వ్యక్తులు వల్ల 42 కుటుంభాల్లో అలజడి రేపింది. 24 ఏళ్ల తర్వాత తమకు మనశ్శాంతి లేకుండా చేసిన వారి బారినుంచి తమకు రక్షణ, తమ ఇళ్లకు భరోసా కల్పించాలని గత ఐదు రోజులగా రోడ్డు ఎక్కి నిరసన ప్రదర్శనలు చేస్తున్న బాధితులకు తెదేపా నాయకులు ఒక్కొక్కరు మద్దతు ఇస్తున్నారు. ఆ క్రమంలో వరుసగా ఐదవ రోజు నిరసన వ్యక్తం చేస్తున్న42 ఫ్లాట్ ఓనర్స్ ని సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్ తమ మద్దతు ప్రకటించారు. ఆయనతో పాటుగా తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావుతెలుగుదేశం పార్టీ మీడియా ఇన్చార్జ్ యేదుపాటి రామయ్య ఈ సంఫీభావ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దూండి రాకేష్ బాధితులతో మాట్లాడుతూ..మీ సమస్యను



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని మీరు చేస్తున్న న్యాయ పోరాటానికి మేము అండగా ఉంటామని చెప్పారు. న్యాయపరంగానే వెళ్దాము న్యాయపరంగానే తేల్చుకుందాము అని ఫ్యాట్ ఓనర్స్ కి హామీ ఇచ్చారు.

# సివిల్ సర్వీస్ అధికారులకు ప్రజలకు సేవచేసే అవకాశం ఎక్కువ

## ఉన్నతస్థాయికి చేరుకోవడానికి విద్యకు మించిన ఆయుధం లేదు !



**విజయవాడ పశ్చిమ జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సివిల్స్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి ఉన్నత అధికారులకు నేరుగా ప్రజలకు సేవచేసే అవకాశం ఎక్కువగా వుంటుందని పలువురు ఉన్నతాధికారులు వ్యాఖ్యానించారు. ఇటీవల ప్రకటించిన సివిల్స్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి, ఇండియన్ రైల్వే మేనేజ్మెంట్ సర్వీసు ఎంపికైనగులూరు సాయిషణ్ముఖ, ప్రభుత్వ అదనపు కార్యదర్శిగా పదవీవిరమణ చేసిన యు. మురళీకృష్ణలకు న్యూస్ (నాయీబ్రాహ్మణ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్‌సర్వీసెస్) ఆధ్వర్యంలో ఐ.వి. ప్యాలెస్ లో జరిగిన అభినందన సభలో వారు ప్రసంగించారు. సమాజంలో ఉన్నతస్థాయికి చేరుకోవడానికివిద్యకు మించిన ఆయుధం లేదని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు కె.వి. మోహనరావు వ్యాఖ్యానించారు. విద్య వల్ల ఆత్మవిశ్వాసం పెరగడంతోపాటున్యూనతను అధిగమించవచ్చునని ఐఎఎస్ అధికారి, రైతు కారికసంస్థ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ బి. రామారావు అన్నారు. హైదారాబాదుచెందిన ఐడిఎస్టి (రక్షణశాఖ) ప్రిన్సిపాల్ కె.వి.రావు మాట్లాడుతూ సివిల్స్ సర్వీస్ ఉత్తీర్ణత సాధించడం సాధారణ విషయం కాదన్నారు.సి.ఐ.డి. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు డాక్టర్ కె.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ అంకితభావం కలిగిన వారు మాత్రమే సివిల్స్, గ్రూప్స్ వంటిపోటీ పరీక్షలలో విజయం సాధిస్తారన్నారు. సివిల్స్ విజయం సాధించిన యువ అధికారి సాయిషణ్ముఖ మాట్లాడుతూ తానుసాధారణ విద్యార్థినని, అయినా తల్లిదండ్రులు ఇచ్చిన ప్రోత్సాహం, పట్టుదలతోపాటు నిరంతర కృషి కారణంగా సివిల్ర్యాంక్ సాధించాననితెలిపారు. షణ్ముక తండ్రి నరసింహయ్య మాట్లాడుతూ తన కుమారుని కోసం తాను కూడా అనేక విషయాలు తెలుసుకున్నానని తెలిపారు. ఉద్యోగవిరమణ చేసిన మురళీ కృష్ణ మాట్లాడుతూ ఒక అధికారిగా కులమతాలకు అతీతంగా తన శక్తి మేరకు సేవలందించడం తనకు ఎంతోసంతృప్తి కలిగిందన్నారు. రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఎం. రవీంద్రనాధబాబు అధ్యక్షత వహించిన ఈ అభినందన సభలో ఇంకా డిప్యూటీ ట్రాన్స్పోర్టుకమీషనర్ ఇ. మీరా ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా డిఆర్డిఎ ప్రొజెక్ట్ డైరక్టర్ ఎ.వి. నాంచారరావు, ప్రకాశంజిల్లా మెప్మా ప్రాజెక్ట డైరక్టర్ పి. శ్రీహరి,ట్రజరీ విభాగ రిటైర్డ్ జాయింట్ డైరక్టర్ సురేంద్రబాబు, రిటైర్డ్ జాయింట్ కలెక్టరు ఓ. శేషయ్యలు మాట్లడుతూ దాదాపు మూడున్నర దశాబ్దాలపాటురాష్ట్రప్రభుత్వ సచివాలయంలో వివిధ హోదాలో సేవలందించడంతోపాటు సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా రెండు పర్యాయాలుసేవలందించిన మురళీ కృష్ణ సేవలను కొనియాడటంతోపాటు సివిల్సో ఉత్తీర్ణత సాధించిన సాయిషణ్ముఖను అభినందించారు. సీనియర్‌పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య నిర్వహించిన ఈ సభలో నాయీబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్కాపురం కనకారావు,గుడివాడ పురపాలక సంఘం మాజీ వైస్ ఛైర్మన్ గుండిమడ రాఘవేంద్రరావు, సీనియర్ బీసీ నాయకులు దాలిపర్తి ధన్వంతరీ, సచివాల ఉద్యోగి ఎం. బాలయ్య తదితరులు ప్రసంగించారు. సభలో తొలుత ప్రముఖ రచయిత డాక్టర్ ప్రభాకర్ రచించిన "కాశీ రహస్యం" అనే గ్రంథాన్ని ఐఎఎస్అధికారి బి.రామారావు, ఐజి కె.వి. మోహనరావు, రిటైర్డ్ ఎస్.పి. రవీంద్రనాధబాబు ఆవిష్కరించారు.

## .నడుపూరులో టిడిపి ఇంటింటి ప్రచారం



**పెదన జులై 07 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెదన నియోజ వర్గంలోని నడుపూరు గ్రామంలో సోమవారం సాయంత్రం సుపరి పాలనలో భాగంగా గ్రామ టిడిపి నాయకులు ఇంటింటి ప్రచార నిర్వహించి ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించారు. శాసనసభ్యుడు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నె పోటీ సాయి కిరణ్ నిరసన అధ్యక్షుడు ప్రసాద్ వెంకటేశ్వరరావు( చిన్నా ) బూతు కన్వీనర్ పరసా చిన్న రాంబాబు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.

# పుట్టుపల్లి లో ఘనంగా పీర్ల ఊరేగింపు



**చేజర్ల జులై 07 (వార్తాప్రభ)** చేజర్ల మండలంలోని పుట్టుపల్లి గ్రామంలో పీర్లలను ఘనంగా ఊరేగింపుగా వీధులలో తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మొహరం వేడుకలను తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. తాళాలు తప్పెట్ల నాదంతో ఊరేగింపు కార్యక్రమం వైభవంగా జరిగింది. శాంతియుతంగా ముగిసిన ఈ వేడుకలు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రజలు ఒకరినొకరు తమకు నచ్చిన అనేక విధాలుగా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇస్లామిక్ సంవత్సరం అయినందున ప్రజలు ఉత్తమ విశ్వాసం మరియు ఆరోగ్యతో ఉండాలని వారు భక్తితో ప్రార్థించారు.

# ముగిసిన మొహరం వీధుల వెంట పీర్ల ఊరేగింపు



**ఇబ్రహీంపట్నం,జులై 07 (వార్తా ప్రభ ప్రతినిధి ):** కొండపల్లి మున్సిపాలిటీ, ఇబ్రహీంపట్నంలో పది రోజులుగా ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మొహరం ఆదివారం ముగిసింది. చివరి రోజు వీధుల వెంట పీర్లలను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ ప్రముఖులు, ముస్లిం మత గురువులు పాల్గొన్నారు. పది రోజులపాటు పీర్ల పంజా వద్ద భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థన నిర్వహించి నిప్పుల గుండాలు తొక్కి మొహరం జరిపారు. కొండపల్లి వీర్ల ఊరేగింపులో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి జంపాల సీతారామయ్య, మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు పాల్గొని ముస్లిం సోదరులకు సంఘీభావం తెలిపారు. తమ నమ్ముకున్న ధర్మానికి దేనికైనా సిద్ధంగా ఉంటామని, ధర్మ పరిరక్షణకు ప్రాణ తాగానికైనా సిద్ధమని నాడు మహమ్మద్ ప్రవక్త మనవులు అసులు బాసిన సందర్భంగా పది రోజులు రోజులు విషాద వదలాలతో జరపటం మొహరం యొక్క ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా, ప్రముఖ న్యాయవాది ముక్తర్ అలీ, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, మైనార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# త్యాగాలకు చిహ్నం మొహరం

*మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు*



**విజయవాడ పశ్చిమ ,జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**త్యాగాలకు చిహ్నం మొహరం అని మాజీ దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు. రాత్రి వన్ టౌన్ లోని పంజా సెంటర్లో మొహరం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ముస్లిం సోదరులందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో పవిత్రంగా జరుపుకునే కార్యక్రమం మొహరం అని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ డాక్టర్ ఎం వి. రాజారాం, వెస్ట్ డివిజన్ ఏసిపి దుర్గారావు, కొత్తపేట సీఐ చిన కొండలరావు, లంకా పీర్ పంజా రన్ హుస్సేని, హాజీ ముతావల్లి ఎస్.కె జిలాని సైదా, ముజావర్లు, స్థానిక వైఎస్ఆర్పిపి 54 డివిజన్ నాయకులు షేక్ హసన్ భాష (జెడ్ ఎస్ బాషి), తదితరులు పంజాలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.

## మొహరం సందర్భంగా షర్బత్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి వెలంపల్లి

**విజయవాడ పశ్చిమ, జులై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మొహరం సందర్భంగా ముస్లిం సోదరులకు పంజా సెంటర్ సమీపంలో మహబూబ్ సుభాని జండా చెట్టు దర్గా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ వారి ఆధ్వర్యంలో జరిగిన షర్బత్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొని ముస్లిం సోదరులకు షర్బత్తును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మౌలానా ఖదీర్ చేసిన ప్రార్థనల్లో వెలంపల్లి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు షేక్ హసన్ భాష (జెడ్ ఎస్ బాషి) మాట్లాడుతూ ఇమామ్ హుస్సేన్ ఆత్మార్పణ దినమైన మొహరంను ముస్లిం సోదరులు ఎంతో భక్తి ప్రపత్తులతో జరుపుకుంటారని చెప్పారు. తమ కమిటీ తరఫున షర్బత్తును పంపిణీ చేసి ముస్లిం సోదరులకు తమ వంతు సేవలందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ అన్సారి, ఖదీర్ భాష, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు



## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ ద్వారా 6,325 కేసులు పరిష్కారం

*సహకరించిన అధికారులకు, కక్షిదారులకు కృతజ్ఞతలు తెలియజేసిన ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎస్.శ్రీదేవి*



**ఏలూరు,జులై 07 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి మరియు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి శ్రీ జస్టిస్ కె.సురేష్ రెడ్డి ఆదేశాలు మేరకు ఈనెల 05 వ తేదీన నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కు జిల్లా వ్యాప్తంగా 35 బెంచీలు ఏర్పాటు చేసి శనివారం రాత్రి వరకు కేసులను పరిష్కరించి నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి ఎస్.శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 6,325 కేసులను పరిష్కరించామని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో 20 సంవత్సరములు పెండింగు ఉన్న కేసును రాజీ చేయడం జరిగిందని ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి యస్.శ్రీదేవి తెలియజేశారు. జాతీయ లోక్ అదాలత్ నందు కేసుల పరిష్కారానికి తోడ్పడిన న్యాయవాదులకు, పోలీసు,రెవెన్యూ,ఇన్సూరెన్స్, అగ్రికల్చర్, లేబరు,నగర పాలక, రవాణా, రైల్వే,ఎక్సైజ్, బ్యాంకు,సంబంధిత అధికారులకు,చిట్ ఫండ్ ప్రతినిధులకు,బిఎస్ఎన్ఎల్ వారికి,ప్రింటు %డ% ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, అడ్వకేట్ను సిబ్బందికి, సహకరించిన వారందరికీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి యస్.శ్రీదేవి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ-కమ్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ కె.రత్నప్రసాదు లు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాస్టారు చెప్పిన జీవిత సత్యాలు



ఎగసిపడే కెరటాలు
ఉదయించే కిరణాలు
నేర్పునోయి పోరాటము
గెలవాలనే ఆరాటము
కదిలిపోయే మేఘాలు
కోయిలమ్మ రాగాలు
పంచునోయి అందాలు
కదిలించును హృదయాలు
వికసించిన కుసుమాలు
వెదజల్లును సౌరభాలు
అహ్లాదమే అమితము
తిలకిస్తే నయనాలు
చూపాలి ఆపన్నహస్తము
చేయాలి సజ్జనుల స్నేహము
ఇక బ్రతుకులు సుఖమయము
తెచ్చిపెట్టును గౌరవము

**గద్వాల సోమన్న,**
9966414580

# ప్రతి ఫిర్యాదును అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశాలు

**విజయవాడ పశ్చిమ జూలై 7 (వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతి ఫిర్యాదును అధికారులు క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. సోమవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు.ప్రధాన కార్యాలయంలో నిర్వహించడమే కాకుండా జోనల్ కార్యాలయం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలించారు. గతవారం ఫిర్యాదు చేసిన దరఖాస్తుల్లో పునరావతం అయిన ఫిర్యాదులను సమీక్షించారు. పునరావతం అవ్వకుండా ప్రజల ఫిర్యాదులను ఎలా పరిగణించాలి, ఎలా పరిశీలించాలి, ఎలా పరిష్కరించాలి వంటి అంశాలపై అధికారులకు సూచించారు. తదుపరి పురమిత్ర ఆప్ ద్వారా ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి వాటిపై ఎటువంటి




చర్యలు తీసుకున్నారు వంటి అంశాలపై చర్చించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యను అర్థం చేసుకొని శాశ్వతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పురమిత్రలో వచ్చే ప్రతి సమస్యను కచ్చితంగా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 22 ఫిర్యాదులు అందగా అందులో పట్టణ ప్రణాళిక సంబంధించినవి 10, ఇంజనీరింగ్ 8, వైద్య , ఆరోగ్యం 1, హార్టికల్చర్ 3 మొత్తం కలిపి 22 ఫిర్యాదులను అందుకున్నారు అధికారులు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్). డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, సూపరింటెండెంటింగ్ ఇంజనీర్లు పి. సత్యకుమారి,పి సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మాల్యాద్రి, జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్ లతా, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత



**ఇబ్రహీంపట్నం, జూలై 07 (వార్తా ప్రభ ప్రతినిధి):**పశ్చిమ ఇబ్రహీంపట్నం లో అక్రమంగా కొనుగోలు చేస్తున్న రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. లభించిన సమాచారం మేరకు పశ్చిమ ఇబ్రహీంపట్నంలో ఇద్దరు వ్యక్తులు ఇంటింటికి తిరిగి రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేస్తున్నారు. సుమారు 130 కేజిల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీఆర్వో బియ్యాన్ని సమీపంలోని రేషన్ షాప్ కు తరలించారు.

# అట్టహాసంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

## ముఖ్య అతిథులుగా హాజరైన జంపాల సీతారామయ్య, చిట్టిబాబు



**ఇబ్రహీంపట్నం, జూలై 7 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, మంద కృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలు ఇబ్రహీంపట్నం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు హాజరై ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మంద కృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులు, వితంతువులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాదిగ కౌన్సిలర్లు నల్లమోతు లక్ష్మీ, వి.జె.దేవకుమారి (అమ్మాజీ), మైనార్టీ నాయకుడు రసూల్, గొల్లపూడి ఏఎంసీ డైరెక్టర్ ఉమామహేశ్వరరావులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు మొండితోక విజయ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పులి దిలీప్, కౌన్సిలర్లు చనమోలు నారాయణ, ఉప్పతల గోపాలరావు, ధరణికోట విజయలక్ష్మి, ఎస్సీ సెల్ నాయకుడు కొత్తపల్లి ప్రకాష్, మాతంగి రమేష్, కూచిపూడి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగావకాశాల కల్పనకు జాబ్‌మేళాలు నిర్వహించండి.

## ఉపాధి అవకాశాలు పొందేలా యువతకు శిక్షణ అందించండి.. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.



**విజయవాడ, జూలై 07 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు పొందేలా జాబ్ మేళాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఉపాధి మరియు శిక్షణ శాఖ అధికారులకు సూచించారు. స్వర్ణాంధ్ర 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీ లక్ష్యాలను సాధించేందుకు కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగావకాశాలను కల్పించేందుకు జాబ్‌మేళాలను నిర్వహించాలన్నారు. అవసరమైన వారికి నైపుణ్య శిక్షణను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకునేలా విస్తృత పచారం కల్పించాలన్నారు. యువతకు సుస్థిర ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈ ఏడాది ఇప్పటి వరకు 53 జాబ్ మేళాలను నిర్వహించి సుమారు 900 మందికి పైగా ఉపాధి అవకాశాలను కల్పించడం అభినందనీయమన్నారు. పదోవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ పూర్తిచేసి అర్హత కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈ నెలలో మోగా జాబ్‌మేళాను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. ఇగ్నైట్ సెల్ సందర్శనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఉపాధి కల్పన అధికారి సి. మధుభూషణ్‌రావు, ఉపాధి కల్పన అధికారి (ఒకేషనల్ అండ్ గైడెన్స్) వైఎస్ బ్రహ్మం, జిల్లా స్కిల్ డవలప్‌మెంట్ అధికారి ఎస్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# బెజవాడ కనకదుర్గమ్మ బంగారు ఆభరణాలు ఎస్ బి ఐ వారికి అప్పగింత

## రూ 26 కోట్ల 58 లక్షల 85 వేల విలువైన 29 కిలోల 510 గ్రాముల బంగారు ఆభరణాలు బ్యాంకు లాకర్ లోకి



**విజయవాడ పశ్చిమ జూలై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై భక్తులు సమర్పించిన బంగారు కానుకలు చాలా కాలముగా స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచిన బంగారు ఆభరణములను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాంధీనగర్ బ్రాంచ్, (జి.ఎం.ఎస్) గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్ నందు సంవత్సరమునకు 0.60 పర్సంటేజ్ వడ్డీ పై డిపాజిట్ చేయదానికి ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రత్యేక శ్రేణి ఉప కలెక్టర్ శ్రీ వి కే




శీనా నాయక్ చర్యలు చేపట్టారు. సోమవారం 29 కేజీల 510 గ్రాములు బంగారం బ్యాంకు కిఅప్పగించారు. విజయవాడ మార్కెట్ రెటు ప్రకారము అప్పచెప్పిన గోల్డ్ విలువ సుమారు 26 కోట్ల 58 లక్షల 85 వేలు రూపాయలు ఉండునని అంచనా.బంగారం అప్పగింత ప్రత్యేక కమిటీ జ్యువలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ , అసిస్టెంట్ కమిషనర్ దేవాదాయ శాఖ పల్లంరాజు, విజయవాడ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం పర్యవేక్షకులు సుబ్రమణ్యం, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ ఏఈఓ పి చంద్రశేఖర్, ఏఈఓ ఎన్ రమేష్ బాబు, ఏ ఈ ఓ ఎం.ఎస్.ఎల్ వాసు, దేవస్థాన గోల్డ్ అప్రైజర్ డి.షమ్మీ, స్పెషల్ పోలీస్ ప్రొటెక్షన్ ఫోర్స్ హెడ్, ముగ్గురు కానిస్టేబుల్స్ సమక్షంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ గాంధీనగర్ బ్రాంచ్ అధికారులకు అప్పజెప్పారు.

# సావనీర్ పోటీల్లో కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక, వుడ్ కార్వింగ్ కళలకు నిబంధనలు సరికాదు...

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిజన్ సెల్ (చేతి వృత్తిదారులు) రాష్ట్ర అధ్యక్షులు..తోలేటి శ్రీకాంత్



**విజయవాడ పశ్చిమ జూలై 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** లేపాక్షి వారు ఇటీవల ప్రకటించిన సావనీర్ డిజైన్ రాష్ట్రస్థాయి పోటీల్లో కళాకారులకు నిబంధనలు పెట్టడం సరికాదని వైసీపీ నాయకులు తోలేటి శ్రీకాంత్ ఓ ప్రకటన లో పేర్కొన్నారు.ముందుగా సావనీర్ డిజైన్ పోటీల్లో బ్రోచర్ విడుదల లో నిబంధనలు పెట్టని లేపాక్షి ఇప్పుడు గైడెన్స్ పేరుతో ఇతర కళలకు సైజులో నిబంధనలు లేవని గుర్తు చేశారు.కేవలం కొండపల్లి బొమ్మలు,ఏటి కొప్పాక, వుడ్ కార్వింగ్,బొమ్మలకు కేవలం అడుగు ఇంటూ అడుగులో 12o12 మాత్రమే కళాఖండాలు చేసుకుని రమ్మని వాటిని మాత్రమే పోటీల్లో పరిగణలో తీసుకుంటామని చెప్పడం సరైన విషయం కాదు ఎందువల్ల అంటే కళాకారుల యొక్క ఆలోచనలకు కేవలం ఒక అడుగులోనే తయారు చేయాలని చెప్పటం వీలుకాని పని కావున కనీసం మూడు అడుగుల వరకు కొండపల్లి బొమ్మలు,ఏటి కొప్పాక,ఉడ్ కార్వింగ్,బొమ్మలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తా ఉన్నా అన్నారు.ఎందువల్ల అంటే కళాకారుల ఆలోచనకు తగ్గట్టుగా కళాఖండాల రూపొందించాల్సిన అవసరం ఉంటుంది మీరు ముందు ప్రకటించిన బ్రోచర్ లో ఎటువంటి నిబంధనలు పెట్టనందున ఇప్పటికే కళాకారులు తమ ఆలోచనలకు అనుగుణంగా కళాఖండాలు తయారీలో నిమగ్నమై ఉన్నారనిఇప్పుడు నిబంధనలో కేవలం అడుగు ఇంటూ అడుగులో 12o12 మాత్రమే చేయాలి వాటిని మాత్రమే పరిగణలోకి తీసుకుంటాము అనే విషయాన్ని మరొకసారి లేపాక్షి,హస్తకళల సంస్థ వారు ఆలోచన చేసి కనీసం మూడు అడుగులు వరకు అవకాశం కల్పించాలని మేం డిమాండ్ చేస్తా ఉన్నామని తోలేటి శ్రీకాంత్ అన్నారు.

# ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాను నిరుద్యోగులకు అందించడమే చంద్రబాబు లక్ష్యం

● ఉద్యోగాలతో పాటు ఇంటికో పారిశ్రామిక వేత్త తయారు చెయ్యడమే సీఎం లక్ష్యం ● సీఎం చంద్రబాబు ఏపీకి సంస్థలు, పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొచ్చి నిరుద్యోగులకు ఆసరా ● గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి

**అనకాపల్లి , జూలై 07 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఐదేళ్ల కాలంలో నిరుద్యోగ యువతీ, యువకులకు 20లక్షల ఉద్యోగాలు అందించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని, రాష్ట్ర భవిష్యత్తుకి చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అండగా ఉం డటంతో పాటు పీఎం నరేంద్ర మోడి ఆశీస్సులు ఏపీ రాష్ట్రంపై పుష్కలంగా లభిస్తుందని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొల్లు పార్థసారథి పేర్కొన్నారు. సోమవారం మాడుగుల టీటీడీ కళ్యాణమండపంలో జరిగిన డీసీసీబి రుణాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యన్నా రాయణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో మంత్రి కొలుసు మాట్లాడుతూ గత ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని పది లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయేలా విధ్వంస పాలన చేసిందని యద్దేవ చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఈ రాష్ట్ర%శీ% అప్పులుపాలవ్వడానికి గల కారణాలు తెలుసుకోవడానికి సీఎం చంద్రబాబుకి ఆరు నెలలు సమయం పట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రమాణ స్వీకారం చేసే సమయానికి పది లక్షల కోట్లు అప్పుల్లో ఉన్న, దాన్ని అధిగమించే విధంగా రాష్ట్రానికి పెట్టుబడి సంస్థలను రప్పించి. అతలకుతలమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టారని అన్నారు. అంతే కాకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం ఎంతటి దౌర్భగ్యమైన పాలన చేసిందంటే గత మా ప్రభుత్వం హయంలో విశాఖపట్నం సిటీలో టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందించే యోచనలో 80శాతం ఇంటి నిర్మాణాలు పూర్తి చేస్తే గత ప్రభుత్వ టిడ్కో లబ్ధిదారుల పేరున బ్యాంకుల్లో రుణాలు తీసుకొని ఆ సొమ్మును కూడా దిగమింగి ఒక్క పైసా కూడా లబ్ధిదారులకు ఇవ్వని గత ప్రభుత్వం అన్నారు. పైగా టిడ్కో ఇళ్లకు బ్యాంకర్లు నోటీసులు జారీ చేస్తే వాటిని చక్కదిద్దింది మా ముఖ్యమంత్రే నని అన్నారు. మా ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టో పొందుపరిచిన విధంగా తల్లికి వందన పథకం ద్వార ఎంతమంది పిల్లలు ఉంటే అందరికి అందరికీ సంబందించి నగదు తల్లుల ఖాతాల్లో జమ అయ్యిందని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విదంగా, దేశంలో ఉన్న అన్ని సంస్థలను ఏపీ రాష్ట్రానికి తీసుకొని వస్తున్నారని అన్నారు. రిలయన్స్ సంస్థ వారు ఏపీలో 65కోట్లు పెట్టుబడికి సిద్ధంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వం 21 రోజుల్లో వ్యవసాయ రైతులకు ధాన్యం కొనుగోలు చేసిన నగదు అందిస్తామని నమ్మ బలికితే దాన్ని కూడా చంద్రబాబు అధికారంలోకి






వచ్చాక రైతులకు బాకాయి ఉన్న 1635కోట్లు చెల్లించారని అన్నారు. పోగాకు రైతులకు కూడా న్యాయం చేశారని అన్నారు. భవిష్యత్తులో ఏపీ రాష్ట్రంలో నిరుద్యోగులు పొట్ట చేత్తోపట్టుకొని వలస పోకుండా ఉండాలంటే మన రాష్ట్రంలో పారిశ్రామికంగా, పర్యాటకం కింద అభివృద్ధి చెందితేనే యువతకు ఉన్నచో టనే ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13నెలలు కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిచేసే విధం గా అడుగులు వేస్తున్నామన్నారు. డీసీసీబి పర్సన్ ఇన్చార్జి కోన తాతారావు మాట్లాడుతూ కేంద్ర సహకార బ్యాంక్ ద్వార తక్కువ వడ్డీకే రుణాలు అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇళ్ల నిర్మాణాలతో పాట్లు వ్యవసాయానికి సంబంచి రుణాలు కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మాడుగుల బ్రాచి పరిధిలో డ్వాక్రా రుణాలు, జీవిత భీమా, ఎస్టీ అదర్శ్కి సంబంధించి 2కోట్ల 58లక్షలు మంజూరు చెయ్యడం జరిగిం దని అన్నారు. అలాగే ఎమ్మెల్యే బండారు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబులు కూడా ప్రసంగించి మాడుగుల నియోజకవర్గ పరిస్థితులు గురించి మంత్రి పార్ధసారదికి వివరించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ పరిశీలకులు ఏసుదాసు, నర్సీపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి వి.వి.రమణ, నియోజకవర్గం ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ శాఖ బి మోహన్ రావు, జిల్లా గృహనిర్మాణ శాఖ పధక సంచాలకులు శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు అద్దెపల్లి జగ్గారావు, ఉండూరు దేముడు, సీఈవో డీవిఎస్ వర్మ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం సాలువాతో సత్కరించి, అమ్మవారి మెమోం టోని అందించారు.

# నిష్కల ప్రజా సేవకులు చనమోలు వెంకట్రావు

## చనుమోలు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన కొండపల్లి మున్సిపాలిటీ తెదేపా నేతలు



**ఇబ్రహీంపట్నం, జూలై 07 (వార్తా ప్రభ ప్రతినిధి):**మచ్చలేని మహా నేత, నిష్కలంక ప్రజా సేవకులు చనమోలు వెంకట్రావు అని కొండపల్లి మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు.ఇబ్రహీంపట్నం ఫెర్రీ రోడ్లో మాజీ మంత్రి వర్యులు చనమోలు వెంకట్రావు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు మరియు కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పూలమాలలు వేసి సోమవారం ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దివంగత నేత,మాజీ మంత్రి , మైలవరం నియోజకవర్గంలో అభివృద్ధికి పునాదులు వేసిన మహనీయులు, నిష్కలంక ప్రజా సేవకులు దివంగత నేత మాజీమంత్రి చనమోలు గారి వెంకట్రావు సేవలు చిరస్మరణీయం. నేడు చనమోలు వెంకట్రావు వర్ధంతి పురస్కరించుకుని ఆయన చేసిన సేవలను ఒక్కసారి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం స్థానిక తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి





**అనుమసముద్రంపేట జూలై 07 (వార్తాప్రభ)** విద్యతోనే అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతారని సీనియర్ ఉపాధ్యాయులు నాగ భూషణం పాఠశాల పూర్వ విద్యార్థి పి మధుసూదన్ రెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ సందాని భాషా పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రమైన ఏఎస్పేట లోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 2024 - 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రతిభ కనపరచి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ ప్రోత్సాహక బహుమతు లలో పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన ఎండి అప్సాకు పొనుగోటి మధుసూదన్ రెడ్డి మహేష్ రెడ్డి వారి తండ్రి మనోహర్ రెడ్డి పదివేల రూపాయలు ప్రోత్సాహక బహుమతి వైఎస్ఆర్సిపి ఆత్మకూరు నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ సంధాని భాష 10000 రూపాయల నగదును అందజేశారు.అలాగే పాఠశాలలో ద్వితీయ స్థానం మార్కులు సాధించిన సోమల సంజీవని కి పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు నాగభూషణం వారి భార్య సత్యవతమ్మ జ్ఞాపకార్ధంగా పదివేల రూపాయలు అందించడం జరిగింది.అలాగే సయ్యద్ సందానిభాష ద్వితీయ స్థానం సాధించిన సంజీవని కి 10000 రూపాయలు ప్రోత్సాహకంగా నగదును అందజేశారు. పాఠశాలలో తృతీయ స్థానంలో మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు మద్దు హనీప్రియ జొన్నలగడ్డ మధులేఖ లకు సయ్యద్ సందాని బాషా 6000 రూపాయలు నగదును వీరందరికీ మెమొంటో లను అందజేశారు.గతంలో ఈ పాఠశాల విద్యార్థి ఎస్.కె అర్షియా పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించినందుకు 20వేల రూపాయలు నగదును అవార్డు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రధానోపాధ్యాయులు కె దొరస్వామి రెడ్డి కరస్పాండెంట్ సిహెచ్ వెంకట రమణారెడ్డి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మెప్మా ఆర్పీలకు ట్యాబ్ ల పంపిణీ

**ఇబ్రహీంపట్నం, జూలై 7 (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత రిసోర్స్ పర్సన్లపై ఉందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య అన్నారు. ఇబ్రహీంపట్నం ఆర్టీసీ కాలనీ సచివాలయం - 2లో మెప్మా ఆర్పీలకు సోమవారం ట్యాబ్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలో ఒకరిని పారిశ్రామికవేత్తగా తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు మాట్లాడుతూ ఆర్పీలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఈ ప్రభుత్వం ద్వారానే ఉద్యోగ భద్రత లభించిందని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాసరావు, కొండపల్లి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు సిహెచ్.వెంకటేశ్వరమ్మ, ఎస్ఈసీ హసీనా, మెప్మా సీఎంఎం పి.వి.శ్రీధర్, సీవోలు కె.వెంకయ్య, పి.నరసమ్మ, ఆర్పీలు, డీజీ లక్ష్మిలు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం

ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట జులై 7:(వార్తప్రభ )** వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ఏడాది పాలనలోనే చేశామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. సోమవారం జగ్గయ్యపేట పట్టణంలో 9వ వార్డు సీతారామపురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, ఇళ్ల పట్టాలు వంటి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. పింఛన్ రూ. 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్లు పడితే చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పింఛను రూ.4000 వేలకు పెంచారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇచ్చాం, మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబోతున్నాం. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ అందజేస్తాం, మెగా డీఎస్సీతో 13 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసాం. కానీ జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనలో కనీసం ఒక్క టీచరు పోస్టు భర్తీ చేసిన పాపాన పోలేదు. చంద్రబాబు అన్న క్యాంటీన్ తో పేదల ఆకలి తీర్చితే జగన్మోహన్ రెడ్డి అన్న క్యాంటీన్ రద్దు చేసి పేదల కడుపు కొట్టారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్లు ప్రారంభించి పేదల ఆకలి తీరుస్తున్నారన్నారు. పి 4 తో రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేక వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, ఎలమంచిలి రాఘవ, గింజుపల్లి రమేష్, కౌన్సిలర్లు పేరం సైదేశ్వర రావు, ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్ నాయకులు కొఠారు సత్యనారాయణ ప్రసాద్, మీసాల చిట్టిబాబు, బొల్లెపల్లి భోజరాజు, సూర్యదేవర రాంప్రసాద్, వేదులపురి సైదా, మల్లెల కొండయ్య, కటికల అనిల్, కర్ల జోజి, దువ్వల రామకృష్ణ, మన్నె నారాయణరావు, సీలం లక్ష్మయ్య, మైల రమణారెడ్డి, పటాపంచుల తిరపారావు, షేక్ ఖాసిం, షేక్ అక్బర్, తోట నాగేశ్వరరావు, తాటి రామారావు, సూర సతీష్, గాలం శ్రీను, షేక్ షరీఫ్, భూక్య బద్యా నాయక్, జవ్వాజి రామకృష్ణ, షేక్ మౌలాలి, గింజుపల్లి కృష్ణ, కోట ప్రభోజీ తదితరులు పాల్గొన్నారు.

# ఇక జగ్గయ్యపేటలో చీకటి వీధులు ఉండవు- మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర



**జగ్గయ్యపేట జులై 7 (వార్తప్రభ )** మున్సిపాలిటీ ప్రాథమిక సదుపాయాలను ప్రజలకు అందించడం పట్ల కట్టుబడిగా పని చేస్తోందని. ఈ క్రమంలో ప్రతి నెలా ఒక ముఖ్యమైన అంశాన్ని ఎంచుకొని, దానిపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించే విధంగా మున్సిపాలిటీ కార్యాచరణను రూపొందించుకుందని. ఇందులో భాగంగా, ఎక్కువగా ప్రజల నుంచి మరియు మున్సిపల్ కౌన్సిలర్ల నుంచి వచ్చిన ఫిర్యాదులు - స్ట్రీట్ లైట్లు (వీధి దీపాలు) వెలగటం లేదు, కొత్త లైట్ల అవసరం అనే విషయాలపై దృష్టి సారించి, జగ్గయ్యపేట మున్సిపాలిటీ 30 వాట్ల సామర్థ్యం గల 300 స్ట్రీట్ లైట్లు ప్రొక్యూర్ చేసిందని. రేపటి నుండి వాటిని మౌంట్ చేసే ప్రక్రియ మొదలవుతుందని. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలియజేసారు. మరియు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సహకారంతో నెలాఖరులోగా ప్రతి వార్డులోని లైటింగ్ సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తాం ఇక జగ్గయ్యపేటలో చీకటి వీధులు ఉండవు అని అన్నారు. ఎవరికైనా వారి వార్డులో లైటింగ్ సంబంధిత సమస్యలు ఉంటే వారు వారి వార్డు కౌన్సిలర్ ని లేదా తనని నేరుగా సంప్రదించవచ్చు. మేము వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తాం అని తెలిపారు. అలాగే ప్రజల సహనానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, గతంలో లైటింగ్ సమస్యల వల్ల ఏర్పడిన అసౌకర్యానికి మున్సిపాలిటీ తరఫున మన్నించమని కోరారు. మనందరం కలిసికట్టుగా ఉత్తమ జగ్గయ్యపేటను నిర్మిద్దాం అని ఆయన పిలుపునిచ్చారు.

# కొనసాగుతున్న కర్లపాటి ట్రస్ట్ వితరణ - పౌష్టికాహారం పంపిణీ



**జగ్గయ్యపేట జులై 7 (వార్తప్రభ)**శ్రీ శ్రీ రామానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో జూలై మాసానికి పౌష్టికాహార లోపం తో బాధపడుతున్న చిన్నారులకు ఐదు వేల రూపాయల నిత్యవసర వస్తువుల పంపిణీ చేయడం జరిగిందని కర్లపాటి ట్రస్ట్ చైర్మన్ సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ట్రస్ట్ కార్యాలయంలో ఈ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. చిన్నారులతోపాటు ఐదుగురు వయోవృద్ధులకు కూడా ఐదు వేల రూపాయల విలువైన నిత్యవసర వస్తువుల్ని అందజేయడం జరిగిందని తెలిపారు. కాగా ఈ కార్యక్రమానికి దేసు రాంచందర్ సహకరించగా , శ్రేయస్సు సంస్థ ప్రతినిది లక్ష్మి , ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఏటీఎం మోడల్‌తో నిత్య ఆదాయం..

**- ఈ విధానంపై పెద్దఎత్తున రైతులకు అవగాహన కల్పించండి - పెరటి, మిద్దె తోటల దిశగానూ ప్రజలను ప్రోత్సహించాలి- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, జులై 7 (వార్తప్రభ)**ఏడాది పొడవునా ఆదాయం వచ్చేలా ఏటీఎం (ఎనీ టైమ్ మనీ) విధానంలో కూరగాయలు, ఆకుకూరలను పండించే విధానంపై పెద్దఎత్తున రైతులకు అవగాహన కల్పించి, ప్రోత్సహించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ, ప్రజా భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం (ఏపీ సీఎన్ఎఫ్) విభాగాల ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఏడు సెంట్ల విస్తీర్ణంలో 22 రకాల విత్తనాలతో ఏటీఎం మోడల్ కూరగాయల పెంపకాన్ని కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ రసాయనిక ఎరువులను విడనాడి రైతులు ప్రకృతి వ్యవసాయం బాట పట్టేలా ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. రసాయన ఎరువుల జోలికి వెళ్లకుండా బీజామృతంతో విత్తన శుద్ధి, ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నాస్త్రం, పంచగవ్య తదితర ప్రకృతి సేద్య విధానాలను ఉపయోగించి ఆరోగ్యకరమైన కూరగాయలు, వ్యవసాయ ఉత్పత్తులను పొంది మెరుగైన ఆదాయాన్ని ఆర్జించవచ్చన్నారు. తక్కువ విస్తీర్ణంలో సైతం వివిధ రకాల కూరగాయలు, దుంప, తీగజాతి రకాల పంటలను పండించడం వల్ల ఏడాది పొడవునా ఆదాయం పొందేందుకు అవకాశముంటుందన్నారు. పెరటి, మిద్దె తోటలు దిశగా కూడా ప్రజలను ప్రోత్సహించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, డీపీఎం శంకర నాయక్, రీజనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అరుణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి

**రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్ :జూలై 07 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో సోమవారం నాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి, అదనపు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# మత్స్యకార సంఘం అధ్యక్షునిగా బొడ్డు తాతయ్య



**పెడన జూలై 07 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన పట్టణ మత్స్యకార సకార సంఘం అధ్యక్షుడిగా బొడ్డు తాతయ్య నియమితులయ్యారు. ఈ మేరకు శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తాతయ్యకు నియామకపు ఉత్తర్వులను తోట మూల లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. పట్టణంలోని 18వ వార్డుకు చెందిన తాతయ్య గతంలో వార్డు టీడీపి కార్యదర్శిగా పనిచేశాడు. ఈ పాలకవర్గం పదవీకాలం ఐదు సంవత్సరాల పాటు ఉంటుంది. అలాగే ఉపాధ్యక్షుడిగా ఒడుగు సాంబయ్య కోశాధికారిగా ఆంజనేయులు సభ్యులుగా వనమాడి వాకలయ్య లంకే శ్రీను నియమించబడ్డారు. శాసనసభ్యులు కృష్ణ ప్రసాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ హన్ను పట్టణ టిడిపి అధ్యక్షులు శ్యామలయ్య పరసా జితేంద్ర అభినందించారు.

# మండలంలో కొనసాగుతున్న సుపరిపాలనకు తొలి అడుగు



**జి.కొండూరు జూలై 07 :(వార్తా ప్రభ ప్రతినిధి):**సీఎం నారా చంద్రబాబు నాయుడు, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాలతో ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా తెదేపా మండల పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మండలంలోని మునగపాడు గ్రామంలో సోమవారం పర్యటించారు. గ్రామంలో గడపగడప కు వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడినాక సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుండటం గురించి ప్రజలకు వివరించారు. తల్లికి వందనం మరియు రాబోయే సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ తొలి ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకుని సూపర్ సిక్స్ అమలు దిశగా పరుగులు పెడుతున్న కూటమి ప్రభుత్వ విజయాలను వివరించారు. రాబోయే రోజుల్లో అన్నదాత సుఖీభవ, ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 45 ఏళ్లు దాటిన బీసీ,ఎస్సీ,ఎస్టీ వారికి నాలుగు వేల పెన్షన్ వంటి ఎన్నో కార్యక్రమాలు రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వం చేస్తుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్ , ఏఎంసీ మాజీ చైర్మన్ నరసింహారావు, ఉమ్మడి వెంకటస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టెం వెంకటేశ్వర్రావు, సెక్రటరీ సాంబ నాయక్ ,రామిశెట్టి శ్రీనివాసరావు , యన్నం జనార్దన్ రెడ్డి, కోన రామ కృష్ణ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుక్కకాటుకు గురైన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట జులై 7 (వార్తప్రభ,)** పట్టణాన్ని కలకలం రేపిన వీధికుక్కల దాడీలో గాయపడిన పలువురు బాధితులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరామర్శించారు. గాయాలపాలైన మహిళలు, వృద్ధులను వ్యక్తిగతంగా పలకరించి ధైర్యం చెప్పారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బందితో చర్చించి, అత్యవసర చికిత్స అందించేందుకు ప్రత్యేక హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూజగ్గయ్యపేట ప్రజలు భయాందోళన లేకుండా జీవించాల్సిన అవసరం ఉంది. వీధికుక్కల సమస్యను సీరియస్‌గా తీసుకుని మున్సిపల్ అధికారులు వెంటనే సమగ్ర చర్యలు చేపట్టాలి. ఇలాంటి ఘటనలు మరల జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజల రక్షణే మా ప్రథమ కర్తవ్యం అని అన్నారు. మున్సిపల్ అధికారులు, స్థానిక వాలంటీర్లతో సమావేశం ఏర్పాటు చేసి, వీధికుక్కల నియంత్రణ కోసం ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించనున్నట్టు ఎమ్మెల్యే ప్రకటించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందన్న సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి తులసి వెంకటకృష్ణ రావు మరియు కూటమీ నాయకులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై టాస్క్ ఫోర్స్ దాడి

**- తొమ్మిది మంది అరెస్టు**

**ఇబ్రహీంపట్నం, జూలై 7: (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని మూలపాడులో పేకాట శిబిరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు సోమవారం రాత్రి దాడి చేశారు. పేకాడుతున్నట్లు పక్కా సమాచారంతో దాడి చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు తొమ్మిది మంది నిందితులను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారి నుంచి రూ.11,430 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జులై 9 సమ్మెకు జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘీభావం

**విజయవాడ: జూలై 07 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశవ్యాప్తంగా జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తోందని రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకట్రావు ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం ప్రకటిస్తున్నామన్నారు.. అందులో భాగస్వాములమవుతున్నానన్నారు.. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా శాఖలు జూలై 9న అన్ని జిల్లా కేంద్రాలలో కేంద్ర కార్మిక సంఘాలతో పాటు జరిగే ఆందోళనలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాల నిర్వహించే ధర్నాలు ప్రదర్శనలు ఇతర ఆందోళన కార్యక్రమాల్లో భాగస్వాములం కావడం ద్వారా కార్మిక ఐక్యతను ప్రదర్శించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను నిలబెట్టుకోగలమని చాటి చెబుదామనీ వారు పేర్కొన్నారు.

# సుజాతనగర్ ప్రజలకు త్వరలోనే పూర్తి స్థాయి కార్పొరేషన్ సేవలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 07 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్,ఇటీవల కొత్తగూడెం కార్పొరేషన్ లో ఏడు పంచాయతీల విలీనమైన సుజాతనగర్ పరిధిలోని ప్రజలకు పూర్తి స్థాయి కొత్తగూడెం కార్పొరేషన్ సేవలు అందచేసేందుకు ఒక నెలరోజులు సమయం పడుతుందని కార్పొరేషన్ కమిషనర్ సుజాత తెలిపారు. కొంతమంది అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పజెప్పి సుజాతనగర్ మండలంలో ఏడు గ్రామపంచాయతీల డేటాను అప్డేట్ చేసి వీలయినంత త్వరగా కార్పొరేషన్ సేవలు అందిస్తామని వారు తెలిపారు.

# బ్యాంక్ రుణాలతో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

***...ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ***
***ప్రతి ఒక్కరూ జనరల్ ఇన్సూరెన్స్ తో పాటు ఆరోగ్య భీమా కలిగివుండాలి.***




**చేజర్ల జూలై 07 (వార్తాప్రభ)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలతోపాటు బ్యాంక్ ఖాతాదారులు బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు అడుగులు వేయాలని ఓబులాయపల్లి గ్రామ సర్పంచ్ కె.వెంకటేశ్వర్లు నాయుడు వెలుగు ఏపీఎం సి.హెచ్ సుజీన అన్నారు. సోమవారం చేజర్ల మండలంలోని ఓబులాయపల్లి గ్రామంలో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ (ఖాతాదారుల చైతన్య అవగాహన సదస్సు) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ రిసోర్స్ పర్సన్స్ చంద్రశేఖర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాదారులు ఖచ్చితమైన లావాదేవీలు నడపాలని డిఫాల్టర్ గా ఉండకూడదని సిబిల్ స్కోర్ కలిగి బ్యాంకు ద్వారా రుణాన్ని పొంది వ్యాపారాభివృద్ధి పొందాలన్నారు. ఎప్పటికప్పుడు సైబర్ నేరగాళ్లు కొత్త దారుల్లో బ్యాంక్ ఖాతాదారులను దోచుకుంటున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రతి వ్యక్తి సంపాదనలో 20 శాతం పొదుపు చేయడం అనేది భారతీయ రిజర్వ్ బ్యాంకు ముఖ్య ఉద్దేశ్యమనిదీనిని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. మహిళలు పొదుపు చేయడం ద్వారానే అభివృద్ధి సాధించగలరన్నారు. అంతర్జాతీయ సర్వే ప్రకారం పురుషుల కంటే మహిళలు సంపాదనలో 84 శాతం పొదుపు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఖాతాదారులు వెలుగు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సాగుపై రైతులకు శిక్షణ



**జగ్గయ్యపేట జూలై 07(వార్తప్రభ)**ఖరీఫ్ పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు యాజమాన్య పద్ధతులపై గరికపాడులో ఉన్న కృషి విజ్ఞానకేంద్రం (కేవీకే)లో సోమవారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు సమన్వయకర్త, డాక్టర్ అచ్యుత రాజు ,శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. సేద్య విభాగపు, శాస్త్రవేత్త డాక్టర్ శివ ప్రసాద్ వరిలో కలుపు మరియు ఎరువుల యాజమాన్యం, సేంద్రియ వ్యవసాయం, పచ్చిరొట్టల పంటలు, ప్రాముఖ్యత, మట్టి పరీక్ష ఆధారిత ఎరువుల యాజమాన్యం గురించి వివరించారు. డాక్టర్ ప్రభావతి (గృహ విజ్ఞాన శాస్త్రవేత్త) విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, పోషకాహారం తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఉద్యాన పంటల్లో ఖరీఫ్ కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు యాజమాన్య పద్ధతుల గురించి ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ లక్ష్మి కళ వివరించారు. మొక్కజొన్నల కత్తెర పురుగు, మిరపలో తామర పురుగు నివారణ చర్యలను డాక్టర్ రాజశేఖర్ ( సస్యరక్షణ విభాగం) రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం అనంతరం రైతులకు విత్తనాలను అందించి రైతులే విత్తన ఉత్పత్తిదారులుగా అవ్వటానికి కావలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.

# సర్పంచి ఆదేశాలతో నీటి సమస్య పరిష్కారం

గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు



**విస్సన్నపేట జూలై 07 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో రాజీవ్ కాలనీలో గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు ఆదేశాలతో రాజీవ్ కాలనీ నందు వాటర్ ట్యాంక్ గేటు వాల్ ను బిగించారు. నీటి సమస్యను పరిష్కరించినందుకు కాలనీవాసుల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏడవ వార్డ్ మెంబర్ అను మోలు శివ బాజీ, వైసీపీ నాయకులు కోటేశ్వరరావు, నక్క త్రివేశ్వరరావు, రామవరపు దుర్గ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కి అస్వస్థత...

-ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సలో చేరిక



**గన్నవరం,జూలై 7 (వార్తాప్రభ) :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మరోసారి అస్వస్థతకు గురయ్యారు. సోమవారం విజయవాడ బందర్ రోడ్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ఆయన చేరారు. ముక్కులో ఒక రందరం పూడి పోవడంతో శ్వాస తీసుకోవడానికి ఆయన బాధపడుతున్నారు. సబ్ జైల్లో ఉండగా కొన్నిసార్లు తీవ్ర ఇబ్బందికి గురవటంతో ప్రభుత్వాసుపత్రితో పాటు ఆయుష్ ఆసుపత్రిలోనూ చికిత్స పొందారు. బెయిల్ మీద బయటకు వచ్చిన తర్వాత ఆయన తేలప్రోలు లోని గృహంలో ఉంటున్నారు. ప్రతిరోజు గన్నవరం, హనుమాన్ జంక్షన్, వీరవల్లి ఆత్కూరు, పోలీస్ స్టేషన్లలో కోర్టు ఆదేశాల మేరకు వివిధ కేసుల నిమిత్తం హాజరవుతు న్నారు. అదేవిధంగా ప్రతి శనివారం ఆయా పోలీస్ స్టేషన్లకు వెళ్లి సంతకాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యపరంగా కొంత ఒత్తిడికి లోనవుతున్నారు. పైన కోర్టును గౌరవించి అన్నిచోట్లకు వెళ్లి వస్తున్నారు. ఇదిలా ఉండగా విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు వంశీకి అన్ని పరీక్షలు నిర్వహించి ముక్కులో రంధ్రం పూడిపోయిందని, అందువల్ల శ్వాస తీసుకోవడం ఇబ్బంది అవుతుందని గుర్తించారు. వెంటనే ఆపరేషన్ చేయాలని చెప్పారు. శుక్రవారం ముక్కు ఆపరేషన్ కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లగా వైద్యులు మరికొన్ని పరీక్షలు చేసి ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాలని సలహా ఇచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం తీవ్ర జ్వరం రావడంతో పాటు గాలి పీల్చుకోవడానికి మరింత ఇబ్బంది అయ్యింది. ముక్కు ఆపరేషన్ చేస్తేనే ఫ్రీగా గాలి పీల్చుకోగలరని వైద్యులు తెల్చి చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయడానికి వైద్యులు వెనుకాడుతున్నారు. ఈ క్రమంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకోమని సలహా ఇచ్చారు. గాలి పీల్చుకునే సమస్య మరింత జటిలం కావడంతో వెంటనే బందర్ రోడ్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆయన చేరారు. వైద్యులు పరీక్షలు చేసి జ్వరం తగ్గడానికి చికిత్సలు చేస్తున్నట్లుగా ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ముక్కు ఆపరేషన్ కు అవసరమైన పరీక్షలు చేస్తున్నారనీ, ఆయన బాగానే ఉన్నారని, భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆయన గన్నవరం నియోజకవర్గంలో తిరుగుతున్నప్పుడు అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి పలకరిస్తున్నారని, మహిళలు ఆయనను చూసి కంటతడి పెట్టుకుంటున్నారని స్నేహితులు చెప్పారు. ఆయన ఎడల ప్రజల్లో మరింత అభిమానం పెరుగుతుంద న్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎవరు తొందరపడి ఆసుపత్రికి వెళ్ళకూడదని విన్నవించారు.

## వాసవి క్లబ్ వనిత విధర్భపురి వారీ చే అమ్మవారికి అషాడ మాసం సారె..



**గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :** తొలి ఏకాదశి రోజు సందర్భంగా వాసవి క్లబ్ వనిత విధర్భపురి, గుడివాడ వారీ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రెసిడెంట్ చలువాది లక్ష్మీ సురేఖ ఇంటి దగ్గర నుండి మేళ తాళాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుతో సుమారుగా 150 ప్లేట్స్ తో అమ్మవారికి ఆషాడ మాసం సారె అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించినారు. ఈ కార్యక్రమానికి ఐసి ఆఫీసర్ తాత రజిని కుమారి, జిల్లా క్యాబినెట్ నంబర్స్ కటకం శ్రీ మహాలక్ష్మి, రవ్వ గిరిజ, జిల్లా సుధారాణి, జట్టి లక్ష్మీ మరియు ఫాస్ట్ ప్రెసిడెంట్ క్లబ్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి సమర్పించిన సారెను సుమారుగా 400 మందికి పంచిపెట్టారు. ఈ క్రమంలో లక్ష్మీ సురేఖ ఇంటి దగ్గర నుండి ఊరేగింపులో పాల్గొన్న వారికి లక్కి డీప్ ద్వారా ఐదుగురికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ చైర్ పర్సన్గా వ్యవహరించిన నూకల లక్ష్మీ శివజ్యోతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు ప్రెసిడెంట్ చలువాది లక్ష్మీ సురేఖ, సెక్రటరీ బోండా నాగవల్లి, ట్రెజరర్ గోకవరపు రోహిణి లు తెలియజేసారు.

## జైలు పక్షుల మధ్య స్నేహం.. ముఠాగా ఏర్పడి పలు జిల్లాలో చోరీలు

● అంతర్ జిల్లాల దొంగల ముఠాను పట్టుకున్న పామర్రు పోలీసులు.. సుమారు 8లక్షల విలుగల బంగారం, సెల్‌పోన్లు రికవరీ



**గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :** అంతర్ జిల్లాల దొంగల ముఠాను పామర్రు పోలీసులు, సిసిఎస్‌ల పనితీరు వల్ల దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి సుమారు 8లక్షల విలువ చేసే బంగారం, ఇతర వస్తువులను అదుపులోకి తీసుకున్నట్లు డియస్పి ధీరజ్‌వినిల్ తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక డియస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడుతూ అంతర్ జిల్లా దొంగల జైలులలో స్నేహం మారి ముఠాగా ఏర్పడి పలు జిల్లాల్లో చోరీలు చేసినట్లు తెలిపారు. పామర్రు మండలం మలయప్పన్ పేటలో జరిగిన చోరీ కేసులో ఐదుగురు అంతర్ రాష్ట్ర దొంగల అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ కేస్‌లో గుడివాడ సిసిఎస్ ఎస్ఐ స్వామిదాసు చిన్న అధారంతో కేసును పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో అరెస్టు అయిన అబ్దుల్ షబ్బీర్, ఎస్కె మున్న (సిరి) కొటారి శ్రీనివాస్, తిరుమలశెట్టి ధనుష్, ప్రతిపాటి సంజయ్‌లపై పలు జిల్లాలో పలు కేసులు ఉన్నట్లు తెలిపారు. ముఠా సభ్యుల్లో గుడివాడ, ఉయ్యూరు, కైకలూరు, ఏలూరు తదితర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు కాగా ఈ కేసులో సుమారు 5లక్షలు విలువ చేసే బంగారు అభరణాలు, సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకంగా దొంగల ముఠా సభ్యులను పట్టుకున్న సిసిఎస్ పోలీసులకు డిఎస్పీ రివార్డులు అందజేశారు. ఈ సమావేశంలో సిసిఎస్ సిఐ రమణమ్మ, పామర్రు సిఐ సుభాకర్, ఎస్ఐ రాజేంద్రప్రసాద్, సిసిఎస్ ఎస్ఐ స్వామిదాసు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌కు ఎనిమిది అర్జీలు



**గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :** స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా 8 గ్రీవెన్స్ అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ సింహాద్రి మనోహార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో టిడ్కో - 4, టౌన్ ప్లానింగ్ - 1, వాటర్, పైప్ లీకేజ్ - 2 మరియు శానిటేషన్ - 1 అప్లికేషన్స్ వచ్చియున్నవి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎ.ఎస్.ఎన్ ప్రసాద్, అక్కౌంట్స్ ఆఫీసర్ జి.టి.నాయుడు, అసిస్టెంట్ సిటి ప్లానర్ ఏ. యేసు బాబు, మునిసిపల్ మేనేజరు బి. నిర్మల కుమార్ మరియు సి.ఎమ్.ఎమ్ మరియు వివిధ సెక్షన్ల సిబ్బంది పాల్గొన్నారు.

## రెండోరోజు వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు



**గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :** ద్వారకా సాయి సేవా సమితి వారిచే గురు పౌర్ణమి వేడుకలలో రెండవ రోజున పంచలోహ శివలింగాన్ని సత్యసాయి వారి సహకారంతో జ్ఞానేశ్వర్ శర్మ గారు మహాన్యాస పూర్వక ఏకాదశ అభిషేకాలు వేణుగోపాలస్వామి దేవస్థానం ప్రాంగణం లో రంగా రంగా వైభవంగా చేయడం జరిగినది. ఈ సందర్భంగా భక్తులు విరివిగా వచ్చి అభిషేకాలు నిర్వహించడం బాబా వారి అభిషేకాలు చేయడము ప్రసాద్ స్వీకరణ జరిగినది. తీర్థము ప్రసాదములు భక్తులందరికీ అందించిన తరువాత అన్న ప్రసాదము 150 మంది భక్తులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సత్యసాయి సేవా సమితి వారు అంతేగాక భాగవత పారాయణం కృష్ణ స్వామికి అద్భుతంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ ద్వారకా సాయి సేవా సమితి గుడివాడ ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఆర్ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం..





**గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :** తమ ఆస్పత్రిలో అరుదైన బ్లాడర్ కాన్సర్ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించామని ఈవిఆర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సిఈవో ఈడ్పుగంటి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గుడివాడలోని ఈవిఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో విలేకరుల సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు మాట్లాడు తూ ఆసుపత్రి వైద్య బందం మరో కీలక విజయాన్ని సాధించిందని, అరుదుగా కనిపించే బ్లాడర్ కాన్సర్ కేసులో క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిందన్నారు. రోగికి మసిల్ ఇన్వేసివ్ బ్లాడర్ కార్సినోమా అని నిర్ధారణ అవ్వడంతో ఆయనకు రాడికల్ సిస్టోప్రోస్టాటెక్టమీ, ఇలియో ఇలియల్ అనాస్టోమోసిస్, బైలాటెరల్ పెల్విక్ లింఫ్ నోడ్ డిసెక్షన్ (ఎల్ఎన్ఎ), ఇలియల్ కండక్ట్ డైవెర్షన్ తదితర కొనసాగిన ఈ శస్త్రచికిత్స సుమారు 9 గంటల పాటు జరిగిందన్నారు. ఆశ్చర్యకరంగా, రోగి ఆపరేషన్ జరిగిన మరుసటి రోజే నడక ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం బాగా మెరుగవుతూ డిశ్చార్జ్కు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఈవిఆర్ ఆసుపత్రి వైద్యులు రేవంత్ కుమార్, ఈడ్పుగంటి రాజ్యలక్ష్మి, సందీప్, అమృత, మౌనిక, సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీతిరుపతమ్మ తల్లి



**పెనుగంచిప్రోలు,జూలై 7 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్యస్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారు తొలి ఏకాదశి పర్వదినం రోజున శాకాంబరీ దేవిగా ఆదివారం భక్తులకు దర్శనం ఇచ్చారు. మరియు సహదేవతా మూర్తులు కూడ శాకాంబరులుగా దర్శనం ఇచ్చారు. దాతలు పెనుగం చిప్రోలు గ్రామం కు చెందిన కర్ల శేషు 15 క్వింటాలు, రెండు తెలుగు రాష్ట్రల శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దీక్ష ప్రచార సమితి వారు 30 క్విం టాలు, శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దీక్ష సమితి భక్తులు 15 క్వింటాలు, ముచన పల్లి భక్తులు అవసరమైన కరేపాకు సమాకూర్చారు. 60 క్వింటాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, తో అమ్మ వారిని స్వామి వారిని సహదేవతా మూర్తులను అలంకరించారు. ఆదివారం తెల్లవారు జామునే అమ్మ వారికి ఆలయ ప్రధాన అర్చకులు మర్రే బోయిన గోపి, ఆలయ కార్యనిర్వాహణాధికారి కిశోర్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ. రమా ఆధ్వర్యంలో వేద పండితులు, పురోహితులు, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన్నారు. ఈ సందర్భంగా ఆలయం లోపల ప్రధానద్వారం వరకు నందిశ్వరుడు వరకు కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో ప్రత్యేక అరంకరణ చేశారు. వేల సంఖ్యలో భక్తులు అమ్మ వారి ని దర్శించుకొన్ని పిల్లాపాపలతోమొక్కు లు తీర్చు కున్నారు.

# ఈనెల 9న దేవస్థానంల హుండీల లెక్కింపు.. ఈ.ఓ. గోపాలరావు

● శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానము మరియు శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానము హుండీల లెక్కింపు..

**గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :** ఈనెల 9వ తేది బుధవారం ఉదయం 10గంటలకు గుడివాడ -జగన్నాధపురం, పాటిమీద వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు అలాగే అదే రోజు అంటే 9వ తేది (బుధవారం) మధ్యాహ్నం 02.00 గంటల నుండి గుడివాడ -బంటుమిల్లి రోడ్‌లో వేంచేసి యున్న శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం.. నందు హుండీల లెక్కింపు కార్యక్రమం నిర్వహించనున్నామనీ సదరు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కె.వి. గోపాలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. దేవస్థానములకు భక్తులచే సమర్పించబడిన కానుకలు, మ్రొక్కు బడుల హుండిలను దేవాదాయ శాఖ పై అధికారుల ఉత్తర్వులను అనుసరించి, గుడివాడ దేవాదాయ శాఖ అధికారుల మరియు భక్తుల సమక్షములో తెరచి లెక్కించబడునని పేర్కొన్నారు. సదరు హుండీల లెక్కింపు కార్యక్రమములో పాల్గొన దలచిన భక్తులు, సేవకులు సాంప్రదాయ దుస్తులు ధరించి వారి వారి యొక్క ఆధార కార్డు నఖలు సదరు దేవస్థాన కార్యాలయము నందు సమర్పించి దేవదాయ ధర్మదాయ శాఖ యొక్క నియమ నిబంధనలకు లోబడి పాల్గొనవలసినదిగా ఈ.ఓ. గోపాలరావు సదరు ప్రకటనలో కోరారు.

## పేరుకే డివిజన కనబడని డివిజన్ ఆఫీసులు



**తిరువూరు,జూలై 7 (వార్తాప్రభ) :** తిరువూరు గత వైసిపి ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజన భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాను రెండు జిల్లాలుగా విడదీయడంతో ఎన్టీఆర్ జిల్లా ఏర్పడింది వెనకబడ్డ ప్రాంతమైన తిరువూరు నియోజకవర్గం డివిజన్ గా ప్రభుత్వం రెవెన్యూడివిజన్ ఏర్పాటు చేసింది ఒక రెవిన్యూ డివిజన్ ఆఫీస్ తప్ప ఇప్పటివరకు డివిజన్ కు సంబంధించిన ఆఫీసులు ప్రభుత్వం తరలించకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి ముఖ్యంగా రవాణా శాఖ ఆఫీస్ లేకపోవడంతో లైసెన్స్ కోసం ఈ ప్రాంత ప్రజలు గన్నవరం విజయవాడ రోజుల తరబడి పనులు మానుకొని వెళ్ళవలసి వస్తుంది డివిజన్ కు సంబంధించిన ఆఫీసులు ప్రభుత్వం స్పందించి ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## అన్నదానం కు రూ. 20,030 విరాళం



**పెనుగంచిప్రోలు, జూలై 7 (వార్తాప్రభ) :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం ప్రకాశం జిల్లా, మర్రి పూడి మండలం గుండ్ల సముద్రం గ్రామ వాస్తవ్యులు బాకా నరసింహారెడ్డి సుజాత దంపతులు వారి కుమార్తె శిరీష పేరుపై శ్రీ అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 20,030/ రూపాయలు విరాళముగా ఆలయ అధికారులకు సమర్పించినారు. వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం అమ్మవారి శేష వస్త్రములు తీర్ధ ప్రసాదములు అందజేసినారు.

## అధికారుల నిర్లక్ష్య ధోరణి కొందరికి వరం

● భక్తులను అవమాన పరుస్తున్న పట్టించుకోని ఆలయ అధికారులు ● అధికారుల తీరు పై మండిపడుతున్న మాజీ చైర్మన్ నూతల పాటి



**పెనుగంచిప్రోలు,జూలై 7 (వార్తాప్రభ) :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా భక్తుల వద్ద అధిక డబ్బులు వసూలు చేస్తున్నా పట్టించుకోని తిరుపతమ్మ ఆలయ అధికారుల తీరుపై మాజీ చైర్మన్ నూతలపాటీ. చెన్న కేశవ రావు మండిపడ్డారు. ప్రముఖ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న పెనుగంచిప్రోలు తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం వద్ద కొందరి స్వార్థం, అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులతో పాటు స్థానికులకు శాపంగా మారిందని తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవ ఆరోపిస్తున్నారు. ప్రధానంగా ఆలయ ప్రధాన ద్వారం వద్దనే భక్తుల దోపిడీ మొదలవుతుందని అన్నారు. వాహనాలు పార్కింగ్ పేరుతో ఆలయం వద్ద పాటలను దక్కించుకున్న వ్యాపారులు, భక్తులకు పార్కింగ్ ప్లేస్ చూపించకపోగా వాహనాల వద్ద నుండి డబ్బులు వసూళ్లకు, గ్రామంలోకి చొచ్చుకు రావడంతో గ్రామంలో ప్రతినిత్యం ట్రాఫిక్ సమస్యల తో భక్తులతో పాటు స్థానికులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్న అధికారులు మాత్రం ఇవి ఏమి పట్టనట్లు వ్యవహరించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ ను క్రమ బద్దీకరించవలసిన పోలీసులు సైతం పట్టించుకోవటం లేదని,అలాగే మున్నే టీ అవతల ఉన్న మామిడి తోట లో కొందరు వ్యాపారులు అసాంఘిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న దాదులు నిర్వహించిన సంబంధిత శాఖ అధికారులు తోటల యజమానులపై కేచులు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. సామాన్యులపై నామమాత్రపు చర్యలతో ఆగిపోవడం వలన దీనిని అదునుగా చేసుకొని వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ గ్రామానికి చెడ్డ పేరు తీసుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యల చేపట్టకపోతే ప్రత్యక్ష ఆందోళనకు కూడా వెనక్కి తగ్గేది లేదని ఆయన హెచ్చరించారు...



కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య గుడివాడ సోమవారం నా భార్య కొనకళ్ల వెంకటేశ్వరమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా శాంతి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధ మహిళలకు చీరలు మామిడి పండ్లు భోజనం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నవోదయ బుక్ షాప్ అధినేత యోగ మాస్టర్ కంచర్ల శ్రీనివాసరావు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో పోకూరి మోహన్ రావు, నాగరాజు, డి చిన్న, బి. తిరుపతయ్య, ఆంజనేయులు మాస్టారు, ఉమాశంకర్, తీరివిధి సుబ్బారావు రామలింగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :

## దయ, కరుణ, శాంతికి ప్రతీక మొహరం



**గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :** మొహరం పురస్కరించుకుని ముస్లిం సోదరులు ఉరేగింపును పట్టణంలోని ముస్లిలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముజవర్, సయ్యద్ ఆరిఫ్, నాజీమున్నిసా, కొండపల్లి అల్తాఫ్‌రజా, కాలేషాఫీర్ బాజీ, అహమ్మద్ బేగ్, అబ్దుల్ అలీమ్, సయ్యద్ ఇర్ఫాన్, అహ్మద్ బేగ్ రహీమున్నిసా, అజీస్‌లు మాట్లాడుతూ మొహరం పండుగ త్యాగానికి, స్పూర్తికి ప్రతీక అన్నారు. విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవటమే మొహరం పండుగ ప్రత్యేకతకి గుర్తుగా ఈ రోజు జరుపుకుంటారన్నారు. రక్తతర్పణ చేయడం మన మానవజాతి త్యాగమని, త్యాగాన్ని గుర్తు చేసుకోవటమే ఈ పండుగ యొక్క ప్రత్యేకతని పేర్కొన్నారు.

## ఘనంగా బూరగడ్డ హరిచరణ్ పుట్టినరోజు వేడుకలు..



**గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :** గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ కుమారుడు బూరగడ్డ హరి చరణ్ పుట్టినరోజు వేడుకలలో ముఖ్య అతిథులుగా ముద్రగడ్డ పద్మనాభం కుమార్తె బర్లపూడి క్రాంతి, బర్లపూడి రవికిరణ్ లు జనసేన పార్టీ వీరమహిళా సౌజన్య, డి.సి.ఎమ్.ఎస్ చైర్మన్ (జనసేన పార్టీ మచిలీపట్నం ఇంచార్జ్) బండి రామకృష్ణ, గుడివాడ మాజీ మునిసిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు, పామర్రు జనసేన ఇంచార్జి తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం నాయకులు చేకూరి జగన్మోహన్ రావు, డాక్టర్ గోర్జీ సత్యనారాయణ మరియు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు మరియు కార్యకర్తలు మొదటి నుండి కార్యక్రమం చివరి వరకు ఉండి విజయవంతం చేసినందుకు గుడివాడ జనసేన పార్టీ తరపున అందరికీ ధన్యవాదాలు తెలియజేసారు.

## ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో.. ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారాలు




**గుడివాడ,జూలై 7 (వార్తాప్రభ) :** దూబశివ రాజేష్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో 2025వ సంవత్సరంలో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో గుడివాడలోని ప్రథమ స్థానంలో నిలిచిన బైపీసీ విభాగంలో 989 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన కొవ్వాడ రేష్మ శ్రీ మహాలక్ష్మి మరియు ఎంపీసీ విభాగంలో 992మార్కులతో పట్టణంలోని ప్రథమ స్థానంలో నిలిచిన గొల్లపల్లి దేదీప్యలకు రాజరాజేశ్వరి ఫ్రూట్స్ అధినేత దూబ శివ రాజేష్ సహకారంతో పదివేల రూపాయల చెక్కును అందజేసి.. కాలనీవాసుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హోమియో వైద్యులు డాక్టర్ గోలి శివప్రసాద్ కుర్రాళ్ళ శ్యాంసుందర్, వంగివరపు నవీన్, మూడేడ్ల శ్రీధర్, దూబ రామకృష్ణ, పెద్దిరమణ, గుడివాడ సత్యనారాయణ, రాంపాటి శ్రీకాంత్, అద్దంకి మురళి మోగసాల ఆపన్న, కుండనాల జగదీష్, గుండు వెంకట్రావు దుబా రామ్ కుమార్, దుబ కిషోర్, గాలి రవికుమార్, శివశంకర్ సాయిని దుర్గాప్రసాద్, పిడుగు గోకుల్ వినయ్ మరియు వార్డు ప్రముఖులు పాల్గొన్నారు.

## కూటమి సుపరి పాలన పై ఇంటింటికి కరపత్రాలు ప్రచారం



**పెనుగంచిప్రోలు,జూలై 7 (వార్తాప్రభ) :** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలు 1 వ వార్డు లో కూటమి సంవత్సరము కాలంలో సుపరి పాలన పై వారు చేసిన అభివృద్ధి పనుల పై తొలి అడుగు ఇంటింటి కీ కరపత్రాలు నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వర రావు, 171 వ బూ త్ కన్వీనర్ మహమ్మద్ అజాద్ లు పంపిణీ చేశారు.

# ఆధునిక ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలి

● రెయిన్బోలో నవజాత శిశువులు, చిన్నపిల్లలకు అంతర్జాతీయ స్థాయి చికిత్సలు ● రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ రామ్ ప్రసాద్ శిష్లా ● రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో విజయవంతంగా నేప్-2025 సదస్సు ● నవజాత శిశువులు, చిన్నపిల్లల చికిత్సల్లో అత్యాధునిక చికిత్సా విధానాలపై నిపుణుల ప్రసంగాలు ● వందల సంఖ్యలో హాజరైన నియోనెటాలజిస్టులు, పీడియాట్రీషియన్లు






**విజయవాడ,జూలై 7 (వార్తాప్రభ) :** నూతన ఆవిష్కరణల ద్వారా మెరుగైన చికిత్సలు అందించే అవకాశం లభిస్తుందని, ఆధునిక ఆవిష్కరణలను అందిపుచ్చుకుని ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలందించాలని క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ రామ్ ప్రసాద్ శిష్లా తెలిపారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, నేషనల్ నియోనెటాలజీ ఫోరం సహకారంతో రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేప్-2025 పేరుతో నియోనేటల్ అండ్ పీడియాట్రిక్ ఎమర్జెన్సీస్ సదస్సు జరిగింది. నగరంలోని నోవోటెల్ హోటల్లో ఆదివారం నిర్వహించిన ఈ సదస్సులో డాక్టర్ రామ్ ప్రసాద్ తదితర నిపుణులు ప్రసంగించారు. నవజాత శిశువులు, చిన్నపిల్లలకు సంబంధించిన అనేక నూతన చికిత్సా విధానాలు అందుబాటులోకి వచ్చాయని రామ్ ప్రసాద్ అన్నారు. ఆధునిక వైద్య చికిత్సలను ప్రజలందరికీ చేరువ చేసేందుకు రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ కృషి చేస్తోందని తెలిపారు. ఆ క్రమంలోనే, గత పదేళ్లుగా 'నేప్' సదస్సులు నిర్వహిస్తూ వస్తున్నామని చెప్పారు. నవజాత శిశువులు, చిన్నపిల్లలకు సంబంధించిన అత్యవసర చికిత్సల్లో అత్యంత అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. సమస్యను నిర్ధారించుకోవడం, సరైన నిర్ణయం తీసుకోవడం, సకాలంలో చికిత్సనందించడం కీలకాంశాలుగా నిలుస్తాయని తెలిపారు. నియోనేటల్, పీడియాట్రిక్ విభాగాల్లోని నవీన చికిత్సా విధానాలపై నైపుణ్యం సాధించి, రోగులకు మరింత మెరుగ్గా సేవలందించాలని డాక్టర్ రామ్ ప్రసాద్ సూచించారు. అనంతరం, రెయిన్బో విజయవాడ ఫెసిలిటీ డైరెక్టర్, నేప్-2025 నిర్వాహకులు డాక్టర్ వి. ప్రసాద్ మాట్లాడుతూ వివిధ విభాగాల వైద్య నిపుణులు, సాంకేతిక సంపత్తి అందుబాటులో ఉంటే అత్యవసర పరిస్థితులను సక్రమంగా నిర్వహించవచ్చని, రాష్ట్రంలోని మరెక్కడా లేని విధంగా, కరెన్సీనగర్ లోని రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్లో అత్యాధునిక నియోనేటల్, పీడియాట్రిక్ విభాగాలున్నాయని వెల్లడించారు. రెయిన్బోలో పీడియాట్రిక్ పల్మనాలజీ, పీడియాట్రిక్ న్యూరాలజీ, పీడియాట్రిక్ యూరాలజీ, పీడియాట్రిక్ హెమటో ఆంకాలజీ, పీడియాట్రిక్ రుమటాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాలతో పాటు, స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ నియోనేటల్, పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ విభాగాలున్నాయని పేర్కొన్నారు. రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్లోని అత్యవసర చికిత్సా విభాగంలో అంతర్జాతీయ స్థాయి వైద్య పరికరాలు, నిష్ణాతులైన వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని తెలియజేశారు. దాదాపు 400 మంది నియోనెటాలజిస్టులు, పీడియాట్రీషియన్లు హాజరైన ఈ నేప్-2025 కార్యక్రమంలోలో రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ కు చెందిన వివిధ విభాగాల నిపుణులు సంబంధిత అంశాలపై ప్రసంగించారు. వ్యాధి నిర్ధారణ, చికిత్సల్లో ఎదురయ్యే సవాళ్లు, వివిధ రకాల చికిత్సల గురించి నిపుణులు విశ్లేషణాత్మకంగా ఉపన్యసించారు. సంబంధిత అంశాలపై సభ్యుల సందేశాలను వారు నివృత్తి చేశారు. రెయిన్బో చిల్డ్రన్స్ హాస్పిటల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ కంచర్ల, ఇంటెన్సివ్ కేర్ డైరెక్టర్ డాక్టర్ దినేష్ కుమార్ చిర్ల మార్గదర్శనంలో ఈ సీఎంఈ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఎస్.సి.పి. రాజు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ వంశీ శివరామరాజు, డాక్టర్ వీణ అక్కినేని, డాక్టర్ శ్రీకాంత్ దోమల, డాక్టర్ శివ సత్య ప్రసూన్ కొర్రపాటి, టి. రమేష్ కుమార్, డాక్టర్ హేమకుమార్, డాక్టర్ బ్రజేష్నా, డాక్టర్ జి. పూజ, డాక్టర్ బి. పవన్ కుమార్, డాక్టర్ వైభవ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ వంటి మహోత్తముల జీవిత చరిత్రలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది : ఎమ్మెల్యే పంతం నానాజీ





**కాకినాడ రూరల్,జూలై 7 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట గ్రామంలో ఉన్న ఏపీ.ఎస్ పీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలు ముత్యా వెంకట రామ లక్ష్మి సహకారంతో ఏర్పాటు చేసిన డొక్కా సీతమ్మ విగ్రహన్నాయి ఎమ్మెల్యే పంతం నానాజీ ఆవిష్కరించారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలో ఆటోమేటివ్ ల్యాబ్, ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్ లను ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ లను ఎమ్మెల్యే పంతం నానాజీ చేతుల మీదుగా అందజేశారు.అలాగే ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు నీట్, ఐఐటి పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్స్ ను అందజేశారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, చిన్నారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పంతం నానాజీ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న తెలుగు ఉపాధ్యాయురాలు ముత్యా వెంకట రామలక్ష్మిని ఎమ్మెల్యే పంతం నానాజీ అభినందించారు. జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనేకమార్లు డొక్కా సీతమ్మ గొప్పతనం గురించి ప్రస్తావించడం జరిగిందని తెలిపారు. ఆమె స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత డొక్కా సీతమ్మ క్యాంటీన్ లు, పాఠశాల పిల్లలకు డొక్క సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాల ద్వారా నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల కమిటీ సభ్యులు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రావు వర్ధంతి



**పెనుగంచిప్రోలు,జూలై 7 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు తూర్పు బజార్ దళితవాడలో మాజీ ఉప ప్రధాని డా. బాబు జగజ్జీవన్ రావు వర్ధంతి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు ఆయన ప్రజలకు చేసిన సేవలు కొనియాడారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ కర్ల వెంకటనారాయణ, మాజీ సర్పంచ్ లేకుండా సుధీర్ బాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్, మాజీ గ్రామపంచాయతీ అధ్యక్షులు నల్లపునేని కొండ, నీటి సంఘం అధ్యక్షులు కర్ల నాగేశ్వరరావు,జిల్లా మైనార్టీ సెల్ నాయకులు, మహమ్మద్ ఆజాద్,కనపర్తి శ్రీనివాసరావు, కథం చిరంజీవి,చేని కొండ బాబు,కంచిపోగు రవి,బొడ్డు శ్రీధర్,బాడిస మేరయ్యా,గూగులోతు, రమేష్, కోట సుధారాణి,పొట్ట పెంజర రాము,మూసిపోయిన కృష్ణ,కోట జాన్సన్, ఓరికల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో గత ప్రభుత్వం వివక్షను చూపింది

-విమర్శించిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**పెడన,జూలై 7 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల అమలులో వివక్షను ఎదుర్కొన్నామని ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో 'సూపర్ 6' పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికీ సమానంగా అందుతున్నాయని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. సోమవారం సాయంత్రం 22వ వార్డులోని ఇంటింటా ప్రచారం'లో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన పనులను ప్రజల ముందు ఉంచడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పిస్తు ప్రజా భాగస్వామ్యంతో పాలనను మరింత పారదర్శకంగా సమర్ధవంతంగా మార్చే దిశగా ఈ కార్యక్రమం దోహదపడుతుందని కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. నియోజకవర్గ పరిశీలకుడు గొట్టిముక్కల రఘురామరాజు మాట్లాడుతూ ఏడాది పాలన పై ప్రజలు పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య,చందన నారాయణరావు,బొడ్డు దీక్షానందుడు కమ్మగంటి వెంకటేశ్వరావు వాహబ్ ఖాన్ పరసా జితేంద్ర పరసా సూర్యనారాయణ బుద్దే మల్లేశ్వరావు, పులి రవి బూసం నాగరాజు యర్రా రవి మల్లా రమేష్ మెడక కిశోర్ తదితరులు పాల్గొన్నారు

# వైఎస్సార్ ఆర్కిటెక్చర్ వర్సిటీ విద్యార్థుల ఆందోళనకు షర్మిల మద్దతు

**విజయవాడ,జూలై 7 (వార్తాప్రభ) :** వైఎస్సార్ కడప జిల్లాలోని ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని, దీనికి గత వైసీపీ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కూటమి ప్రభుత్వం కూడా బాధ్యత వహించాలని... దీనికి సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్ సమాధానం చెప్పాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. వర్సిటీలో ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఆమె సోమవారం మద్దతు తెలిపి, వారి సమస్యలపై తీవ్రంగా స్పందించారు. కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (సీవోఏ) నుంచి తప్పనిసరి అనుమతులు లేకుండా 2020లో విద్యార్థులను ఎలా చేర్చుకున్నారని ఆమె యూనివర్సిటీ యాజమాన్యాన్ని నిలదీశారు.

# ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కు జర్నలిస్టులు కృతజ్ఞతలు

-జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే యార్లగడ్డ.



**హనుమాన్ జంక్షన్,జూలై 7 (వార్తాప్రభ) :** జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని అసెంబ్లీ సమావేశాల్లో కోరిన ఏకైక ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాత్రమే. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రభుత్వాన్ని కోరటం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు రాష్ట్ర క్యాబినెట్ తీర్మానించారు. వెంటనే మంత్రి వర్గ కమిటీని నియమించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఆనందం వ్యక్తం చేస్తూ వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ అమరావతి కార్యవర్గ సభ్యులు బాపులపాడు మండలం సింగన్నగూడెం గ్రామంలో శనివారం సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కు శాలువా కప్పి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కు జర్నలిస్ట్ లు కృతజ్ఞతలు తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ అమరావతి అధ్యక్షులు కోట సురేష్, కార్యదర్శి ఇంటి దేవసహాయం, సహాయకార్యదర్శి తిరుమలశెట్టి రవి, ట్రజరర్ షేక్ కరీం బాషా, కార్యవర్గ సభ్యుడు లక్ష్మణరావు, సభ్యులు నూకల శ్రీకాంత్, ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం : మంత్రి గొట్టిపాటి





**గన్నవరం,జూలై 7 (వార్తాప్రభ) :** అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేరుస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హామీ ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో సోమవారం ఉదయం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తో కలిసి సూపర్ పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తుందని ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని ఈ విషయంలో ఏవిధమైన అపోహలకు తావు లేదని తేల్చి చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో ఎక్కువ మంది ఇళ్ల స్థలాలు కావాలని అడుగుతున్నారని ఈ విషయం ఇప్పటికే ప్రభుత్వం దృష్టిలో ఉందని ప్రభుత్వ నిర్ణయం మేరకు అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ విజయవాడ రూరల్ మండలం గన్నవరం నియోజకవర్గంలోని గ్రామాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో చర్చించి విజయవాడ మున్సిపాలిటీలో కలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కకృషితో రాబోయే రెండేళ్ల కాలంలో రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం పూర్తవుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అన్నవరం నియోజకవర్గం లో విద్యుత్ ఉప కేంద్రాల మంజూరు చేయడంతో పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి సహకరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను మీరు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గడ్డల చిన్న రామారావు, గ్రామ టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ చాగంటి కృష్ణ, కోనేరు సందీప్, కోనేరు పెద్దబాబు, మాజీ సర్పంచ్ వారికూటి కోటేశ్వరరావు, మహిళా నాయకురాలు పొదిలి లలిత, గోగం బాల కోటయ్య, వెల్నానికి శరత్, కోనేరు వెంకట నారాయణ, గుడవల్లి నరసయ్యా, బొప్పన హరి కృష్ణ, అద్దె పల్లి సాంబు, కొల్ల ఆనంద్,బండి నాని, మధు తేజ తదితరులు పాల్గొన్నారు...

# సమయపాలన పాటించకుంటే సస్పెన్షన్..

● గ్రీవెన్స్ హాల్ డోర్లు ఉదయం 9.30కల్లా బంద్ చేయండి ● ఆలస్యంగా వచ్చే జిల్లా అధికారులపై వేటు తప్పదు ● సమయపాలనే అధికారుల పనితీరుకు గీటురాయి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,జూలై 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) సమావేశానికి జిల్లా అధికారులు సమయపాలన పాటించకుంటే సస్పెన్షన్ చేసేందుకు వెనుకాడబోమని, ఉదయం 9.30 గంటలకల్లా గ్రీవెన్స్ హాల్కు జిల్ల అధికారులు చేరుకోవాలని, ఆలస్యమైతే వేటు తప్పదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ హెచ్చరించారు. జిల్లా కలెక్టరేట్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ హాల్ అయిన పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు కలెక్టర్ నుంచి ఊహించని సంఘటన ఎదురైంది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లాస్థాయి గ్రీవెన్స్కు ఉదయం 9.30 గంటలకు హాజరుకావాలని జిల్లా రెవెన్యూ అధికారి నుంచి అధికారులకు సమాచారం అందుతుంది. ఈ సమాచారం మేరకు ఉదయం 9.30 గంటలకు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ గ్రీవెన్స్ హాల్కు చేరుకున్నారు. కొందరు అధికారులు సమావేశానికి ఆలస్యంగా రావడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఒకింత అసహనానికి గురై ఆలస్యంగా చేరుకున్న అధికారులకు తుది హెచ్చరికలు జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు సంబంధించి సమీక్షను నిర్వహించి మరింత పారదర్శకతతో పాటు అర్జీల పరిష్కారంలో ఎదురయ్యే సమస్యలపై సమీక్షించి పరిష్కారం చూపేందుకు 9.30 గంటలకల్లా గ్రీవెన్స్కు హాజరుకావాలని పంపిన సమాచారాన్ని కొందరు జిల్లా అధికారులు బేఖాతరు చేయడం విధులపట్ల అలసత్వం ప్రదర్శిస్తున్నట్లు భావించాల్సి వస్తోందన్నారు. ఇకపై ఇలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోనన్నారు. 9.30 గంటలకు గ్రీవెన్స్ హాల్ డోర్లు మూసివేయాలని సంబంధిత సిబ్బందికి కలెక్టర్ హుకుం జారీచేశారు. 10 గంటలకల్లా హాజరుపట్టికను తమ ముందు ఉంచాలని.. ముందస్తు అనుమతి లేకుండా ఆలస్యంగా వచ్చినా, గైర్హాజరైనా అధికారులను సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. సమయపాలన అధికారుల పనితీరుకు కొలమానమని అన్నారు. టీమ్ ఎన్టీఆర్ స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారంలోనూ జిల్లాను అగ్రగామిగా నిలపడం ప్రతిఒక్కరి కర్తవ్యంగా భావించాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

**138 అర్జీల స్వీకరణ:** రెవెన్యూ శాఖకు సంబంధించి 53, పోలీస్ 23, ఎంఏయుడి 17, పౌరసరఫరాలు 6, హెల్త్ 6, పంచాయతీరాజ్ 6, కలెక్టరేట్ విద్య 3, డిఆర్డిఏ 3, వ్యవసాయం 2, డ్వామా 2, విద్య 2, పోల్యూషన్ కంట్రోల్ బోర్డు 2, సర్వే 2, ఏపిసిపిడిసిఎల్, ఏపిఎస్డబ్ల్యుఆర్ఇఐఎస్, విభిన్నప్రతిభావంతులు, అగ్నిమాపకాలు, కెడిసిసి బ్యాంకు, ఎల్డిఎం, గనులు మరియు భూగర్భ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు, ఆర్ఐవో, ఆర్డబ్ల్యుఎస్, రవాణా కు సంబంధించి ఒక్కొక్క అర్జీతో కలిపి మొత్తం 138 అర్జీలు స్వీకరించిన్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలను ఉపేక్షించేది లేదు - అవనిగడ్డ డిఎస్పీ విద్యశ్రీ.




**అవనిగడ్డ,జూలై 7 (వార్తాప్రభ) :** అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని అవనిగడ్డ డి.ఎస్.పి విద్యశ్రీ స్పష్టం చేశారు.సోమవారం ఆమె తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో ఇసుక, బుసక, మట్టి లాంటివి , రేషన్ బియ్యం, మద్యం అక్రమ రవాణా, జూదం, గ్రామాలలో బెల్ట్ షాపులు లాంటివి నిర్వహించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు.కొంతమంది వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలకు అండగా ఉంటూ పోలీసువారి విధులకు ఆటంకం కలిగిస్తున్నారని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.అవనిగడ్డ సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్న 9440796406 ఈ నెంబర్కు ఫోన్ చేసి వివరాలు తెలియజేయవచ్చని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.

# చనమోలు వెంకట్రావు కి విగ్రహాలకు నివాళులర్పించిన ఎంపీపీ లక్ష్మి తిరుపతమ్మ



**జి.కొండూరు,జూలై 7 (వార్తాప్రభ) :** దివంగత నేత మాజీ మంత్రి చనమోలు వెంకట్రావు 17వ వర్ధంతి పురస్కరించు కొని ఆయనకు ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి సోమవారం ఉదయం ఘనంగా నివాళులర్పించారు. జి.కొండూరు పులివాగు వంతెన పక్కనున్న వై యస్ రాజశేఖరరెడ్డి, చనమోలు వెంకట్రావు విగ్రహాలకు లక్ష్మీ తిరుపతమ్మ నాయకులు, ప్రజాప్రతినిధులతో పూలమాలలు వేశారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండల అరుణ, కేడీసీసీ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ వేములకొండ రాంబాబు, సీనియర్ నాయకులు వేములకొండ సాంబశివరావు, మందా కాంతయ్య, పజ్జూరు కృష్ణ రావు, దొప్పల రాంబాబు, భాస్కర్ రావు, ముత్తయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు వేములకొండ విష్ణు, రామయ్య,ఉంద్రకొండ నాగరాజు, పజ్జూరు కిషోర్, పజ్జూరు గోపి తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188